నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
మంగళవారం | జులై 16, 2024 | www.navatelangana.com


## మొహర్రంను శాంతియుతంగా జరుపుకోవాలి

- డీఎస్పీ శివరాంరెడ్డి

**నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్**

ఈ నెల 17 న జరిగే మొహర్రం పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని డీఎస్పీ శివరాంరెడ్డి కోరారు. నలగొండ ఒన్ టౌన్ పోలీసు స్టేషన్ లో సోమవారం అలం కమిటీ సభ్యులు, ఆర్గనైజేర్స్, మత పెద్దల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పండుగ ను భక్తి శ్రద్ధలతో, ఎలాంటి ట్రాఫిక్ ఆంతరాయం లేకుండా జరుపుకోవాలని సూచించిచారు.ఈ కార్యక్రమంలో నలగొండ ఒన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ వి.శంకర్, అలం కమిటీ సభ్యులు తహేరుభాయి, బషీర్, హన్ను, పర్వెజు, యూసఫ్ పాల్గొన్నారు.

## దశమి. హిందుస్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలి

**నవతెలంగాణ -చిట్యాలటౌన్**

మండలంలోని వెలిమినేడు గ్రామంలో కాలుష్యపు రసాయనలను వదులుతున్న దశమి, హిందుస్ లేబరేటరీస్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు సోమవారం కలెక్టర్, పొల్యూషన్ బోర్డు అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కంపెనీల వల్ల వచ్చే కాలుష్యం, వ్యర్థ రసాయనాల వల్ల ఈ ప్రాంతంలోని చెట్లు, నీరు కలుషితమై పశుగ్రాసం దెబ్బతిని పశువులకు తినడానికి గడ్డి కూడా కరవైతుందని ,కలుషితమైన నీటిని తాగడం వల్ల కిడ్నీ సమస్యలు, స్త్రీలకు గర్భస్రావాలు అవుతున్నాయని తెలిపారు. ఈ కంపెనీలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోలి మహేష్, కూరాకుల సురేష్ ,చెరుకు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎత్తిపోతలకు మరమ్మతులు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



**నవతెలంగాణ- వేములపల్లి**

సాగర్ ఎడమ కాలువ పై అస్తవ్యస్తంగా ఉన్న ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రం లోని ఎల్ 14 ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సాగర్ ఎడమకాలపై 42 ఎత్తిపోతల పథకాలు ఉన్నాయన్నారు. గతంలో ప్రపంచ బ్యాంకు నిధులతో ఆధునీకరణ పనులు చేపట్టారన్నారు. కాంట్రాక్టర్లు పూర్తిస్థాయిలో మరమత్తులు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. పదేళ్ల క్రితం నుండి ఎత్తిపోతల పథకాలు మరమ్మత్తులకు నోచుకోలేదన్నారు. ఒక్కొక్క ఎత్తిపోతల పథకంలో ఐదు మోటర్లు ఉండగా ఒకటి రెండు మాత్రమే పనిచేస్తున్నాయన్నారు. కాలువలు ,పైపులైన్లు తూములు అస్తవ్యస్తంగా మారాయి అన్నారు. పాలకులు మారిన ఎత్తిపోతల పథకాల పరిస్థితి మారడం లేదన్నారు. గత సంవత్సరం ఖరీఫ్ ,రబీ లో పంటల పండక రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల పాలయ్యారన్నారు. ఈ ఖరీఫ్ సీజన్ కైనా ప్రభుత్వం దృష్టి సారించి ఎత్తిపోతల పథకాలకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు నిర్వహించాలని కోరారు. ఆయన వెంట సీపీఐ(ఎం) మండలాల కార్యదర్శులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, పాదూరి శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన, మాజీ వైస్ సర్పంచ్ ప్రణీత్ రెడ్డి రైతు సంఘం నాయకులు పాల్వాయి రామ్ రెడ్డి, సీఐటీయూ నాయకులు వడ్డగాని సైదులు, పుట్టల సైదులు, రైతులు ఉన్నారు.

## పెన్షన్ దారుల సమస్యలను పరిష్కరించాలి

- టప్రా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పందిరి శ్యాంసుందర్




**నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్**

పెన్షన్ దారుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని టప్రా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ డిమాండ్ చేశారు. సోమవారం పెన్షన్ దారుల పెండింగ్ సమస్యల సాధన కోసం ప్రభుత్వ పెన్షన్ దారుల సంయుక్త కార్యాచరణ సమితి( జేఏసి) ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టర్ నారాయణరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో వున్న నాలుగు విడతల కరువు భత్యం (డిఆర్) ను జూలై 2022 నుండి మంజూరు చేయాలని, రెండవ పీఆర్సీ ని అమలు చేయాలని, ఐఆర్ ను 5 శాతం నుండి 20 శాత పెంచాలని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీము అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో అమలు చేయాలని, జిల్లాకు రెండు వెల్ నెస్ సెంటర్ల ను ఏర్పాటు చేసి నాణ్యమైన వైద్యం అందించాలని, మందులు, ఉచిత పరీక్షల సదుపాయం కల్పించాలని,తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న పెన్షనర్లకు ప్రత్యేక ఇన్సెంటివ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు యమ్ సోమయ్య, టాప్రా జిల్లా గౌరవ అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, రాష్ట్ర కౌన్సిలర్ వనం వాణిశ్రీ, ఎస్టిపిటిఎ రాష్ట్ర కార్యదర్శి ఎస్. యాదయ్య, ఆర్సిటిఏ జోనల్ సెక్రెటరీ బి. రాఘవరెడ్డి, అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు జి.రాములు, టాప్రా మిర్యాలగూడ డివిజన్ నాయకులు పి. రమణారెడ్డి కార్యదర్శి పులి కృష్ణమూర్తి, నకిరేకల్ డివిజన్ కార్యదర్శి కోడి మల్లయ్య, కౌసల్య పాల్గొన్నారు.

## కౌలు రైతులకు గుర్తింపు కార్డులివ్వాలి

- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం



**నవతెలంగాణ-చండూరు**

కౌలు రైతులను గ్రామ సభల ద్వారా ప్రభుత్వమే గుర్తించి,రుణ గుర్తింపు కార్డులు ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుబండ శ్రీశైలం అన్నారు. సోమవారం గట్టుప్పల్ మండల పరిధిలోని అంతంపేట,నామాపురం గ్రామాల్లో కౌలు రైతుల సమస్యలపై సర్వే నిర్వహించారు.. కౌలు రైతులకు పంట రుణాలు, రైతుబంధు, రుణమాఫీ, ప్రభుత్వమే అందజేయాలని సర్వే బృందానికి వివరించారు. కౌలుకు సంబంధించినది ప్రతి ఎకరానికి 5,000 నుండి10,000వరకురైతులు కౌలు చెల్లిస్తున్నారన్నారు.. భూమిలేని కౌలు రైతులు 30 మంది ఉన్నారన్నారు. ఈ గ్రామంలోపత్తి,మిర్చి, వరి, కందులు, నిమ్మ, బత్తాయి, ఆయిల్ పాము వ్యవసాయ పంటలమీదనే ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. వీరికి ప్రభుత్వ నుండి పంట రుణాలు అందడం లేదన్నారు. సాగు చేసే రైతులందరికీ వయసుతో నిమిత్తం లేకుండా రైతు బీమా ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులురాచమల్ల వెంకటరెడ్డి,ఎస్, యాదయ్య, టి.సైదులు,మారయ్య, రమేష్, వీరమల్ల బిక్షం, శ్రీను, శంకరయ్య, ఏ.రమేష్ పాల్గొన్నారు.

# వర్షంతో... పంటలకు జీవం

- జిల్లా వ్యాప్తంగా 94.6 శాతం వర్షపాతం నమోదు
- అత్యధికంగా చిట్యాల మండలంలో, అత్యల్పంగా అనుముల మండలంలో నమోదు



**నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్**

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో 94.6 మిల్లీమీటర్ల సరాసరి వర్షపాతం నమోదయింది. ప్రస్తుతం వానాకాలమే అయినప్పటికీ వర్షాలు మాత్రం అడపాదడపానే కురుస్తున్నాయి. విత్తనాలు విత్తుకున్న రైతులు వర్షం కోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఆదివారం నుండి సోమవారం ఉదయం వరకు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వర్షం కురిసింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జూన్ 1 తేదీ నుండి సోమవారం నాటికి 141.9 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 189.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. జిల్లా వ్యాప్తంగా చూస్తే పడాల్సిన వర్షానికి 33 శాతం అధిక వర్షపాతం నమోదయింది. ఇప్పటివరకు అత్యధికంగా చిట్యాల మండలంలో 18.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా అత్యల్పంగా అనుముల మండలంలో 0.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

మండలాల వారిగా వర్షపాతం వివరాలు...

చిట్యాలలో 18.2 మిల్లీమీటర్ల వర్షపాతం, శాలిగౌరారం 15.5,నార్కెట్పల్లి 15.1,మర్రిగూడ 6.9,గట్టుపల్ 4.5,కట్టంగూర్ 4.3,చింతపల్లి 3.5, చండూర్ 3.3,నల్గొండ 2.8,మునుగోడు 2.6, తిప్పర్తి 2.3,గుండ్లపల్లి 2.2,గుర్రంపోడ్ 1.8, దేవరకొండ 1.8,నాంపల్లి 1.8,కేతేపల్లి 1.7, నక్రేకల్ 1.6,మాడుగులపల్లి 1.2,కనగల్ 1.0, కొండ మల్లేపల్లి 0.9,చందంపేట 0.8,వేములపల్లి 0.3, త్రిపురారం 0.2,పిఏ పల్లి 0.2, అనుముల 0.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.



## ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాలి

- కలెక్టర్ నారాయణరెడ్డి

**నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్**

ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి సందర్భంగా ఆయన ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను ఒకటికి రెండుసార్లు చదివి, పిర్యాదుదారులతో మాట్లాడి సమస్యను తెలుసుకుని ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. జిల్లా అధికారులను తన వద్దకు పిలిపించుకొని ఫిర్యాదులు పరిష్కారం అయ్యేలా చూశారు. ప్రజావాణి ఫిర్యాదులను అన్ని స్థాయిలలో ఎప్పటికప్పుడే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం 73 ఫిర్యాదులు రాగా వీటిలో ఎప్పటిలాగే వ్యక్తిగత సమస్యలు, భూ సంబంధిత సమస్యలు, ఉపాధి ,ఉద్యోగ అవకాశాలు ,హాస్టల్ సీట్లు వంటివి ఉన్నాయి.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

**ఇంటింటా ఇన్నోవేషన్ గోడపత్రిక ఆవిష్కరణ**

**ఆగస్టు 3 లోగా వాట్సాప్ ద్వారా ఆవిష్కరణలు పంపాలి**

గ్రామీణ ప్రాంత ఆవిష్కర్తలకు సాధికారత కల్పించడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో రూపొందించిన ఇంటింటా ఇన్నోవేషన్ గోడపత్రికను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆవిష్కర్తలు ఆగస్టు 3లోగా నూతన ఆవిష్కరణలకు సంబంధించిన చిత్రాలు, వీడియోలను సెల్ ఫోన్ నెంబర్ 9100678543 నంబర్ కు వాట్సాప్ ద్వారా పంపించాలని ఆయన కోరారు.ఆవిష్కర్త పేరు, వయస్సు, ఫొటో, వృత్తి, గ్రామం, మండలం, జిల్లా ,ఆవిష్కరణ పేరు, ఆవిష్కరణకు సంబంధించిన వివరణ 100 పదాలతో రాసి పంపించాలన్నారు. అలాగే ఆవిష్కరణ కు సంబంధించిన నాలుగు ఫొటోలను, రెండు నిమిషాల వీడియోను పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర ,అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డీపీఓ మురళి, ఇంటింటా ఇన్నోవేషన్ నల్గొండ జిల్లా కో-ఆర్డినేటర్ మాలోతు అఖిల్ ,తదితరులు పాల్గొన్నారు.

## బాలునాయక్ ద్వారానే అభివృద్ధి సాధ్యం



**నవతెలంగాణ- చింతపల్లి**

దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ద్వారానే దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ జిల్లా నాయకులు అండేకర్ వెంకటేష్ అన్నారు. సోమవారం మండలంలోని కుర్మేడు గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గం వెనుకబడ్డ ప్రాంతమన్నారు. కాంగ్రెస్ పార్టీ తోటే కేవలం బాలునాయక్ తోటే దేవరకొండ నియోజకవర్గం సస్యశ్యామలమవుతుందన్నారు. గత మూడు దఫాలుగా దేవరకొండ నియోజకవర్గం నుండి గెలుపొంది ప్రజల మన్ననలు పొందిన ఏకైక వ్యక్తి నేనావత్ బాల్ నాయక్ అని, రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణలో తప్పకుండా మంత్రి పదవి వరిస్తుందనిఅన్నారు. త్వరలో ఒకేసారి రైతు రుణమాఫీ చేసి రైతుల కుటుంబాల్లో ఆనందభాష్పాలు నింపుతారని . రైతుబంధు పది ఎకరాల లోపు అయితే సరైనదే మంచి నిర్ణయం అని రైతులు తెలపడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు అండేకర్ అశోక్, మహమ్మద్ చాంద్ పాషా, చిక్కొండ పెద్దిరాజు, తేరేటిపల్లి శేఖర్, పగడాల శివ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు

- ఎమ్మెల్యే వేముల వీరేశం

**నవతెలంగాణ-నకిరేకల్**

అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని స్థానిక



ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం స్థానిక పన్నాల గూడెం క్యాంపు కార్యాలయంలో మునిసిపల్ వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, 20వ వార్డు కౌన్సిలర్ చెవుగోని రాములమ్మ సైదులు తోపాటు ఆయా వార్డులకు చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి స్థానిక ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిరేకల్ మున్సిపాలిటీని సుందరీకరణ చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మెన్ నాగులంచ వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నకిరేకంటి ఏసుపాదం, మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి, నాయకులు లింగాల వెంకన్న, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**డ్రోన్ పరికరాన్ని ప్రారంభించిన వీరేశం**

మండలంలోని చందంపల్లి గ్రామానికి చెందిన చిర్రబోయిన నాగరాజు నూతనంగా కొనుగోలు చేసిన వ్యవసాయ డ్రోన్ రసాయన పిచికారి యంత్రాన్ని సోమవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు యాస కరుణాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## పదోన్నతుల్లో మిగిలిన ఖాళీలను వెంటనే భర్తీ చేయండి

**నవతెలంగాణ-నకిరేకల్**

పదోన్నతులలో మిగిలిన ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు టి. నరసింహమూర్తి డిమాండ్ చేశారు.సోమవారం నకిరేకల్ మండలంలోని వివిధ పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో సమయాభావం, సాంకేతిక సమస్యల వలన కొందరు ఉపాధ్యాయులు నష్టపోయారని, ఎస్జీటీ వెబ్ ఆప్షన్స్ సందర్భంలో అప్రకటిత రేషనలైజేషన్ అమలు చేస్తూ ఖాళీలను బ్లాక్ చేయటం, సమయం తక్కువగా ఇవ్వటం, బదిలీ అయిన అందరినీ రిలీవ్ చేయకపోవటం వల్ల పలువురు ఉపాధ్యాయులకు నష్టం జరిగిందన్నారు. పలు పాఠశాలల్లో ఏర్పడిన ఉపాధ్యాయుల అసమతుల్యతను పరిష్కరించాలని, సాంకేతిక సమస్యల కారణంగా, సమయాభావం, అవగాహన లోపంతో పొరపాటుగా ఆప్షన్స్ ఇవ్వటం వల్ల నష్టపోయిన ఉపాధ్యాయుల అప్పీల్స్ ను పరిశీలించి సానుకూలంగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలు సిహెచ్.వరలక్ష్మి, సైదమ్మ, సీనియర్ నాయకులు పి.తిరుమలయ్య, సిహెచ్.రవీందర్, బి.వేణుగోపాల్, కె.నవీన్ రెడ్డి, ఎల్.నగేష్, పి.రమేష్, వెంకన్న, రామకృష్ణ రెడ్డి, మల్లేష్, రాజేందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, బి.శ్రీనివాసులు, ఐ.గోవర్ధన్, ఆర్.శ్రీనివాస్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడీ బాట

**నవతెలంగాన-చిట్యాలటౌన్**

చిట్యాల మండలములో ఉరుమడ్ల, వెలిమినేడు,పిట్టంపల్లి,నేరడ తాళ్ల వెల్లంల గ్రామాలతో పాటు చిట్యాల మున్సిపాలిటీలో అంగన్వాడీ కేంద్రాలలో సోమవారం అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. మూడేండ్ల నుండి ఆరేండ్ల పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని ఇంటింటికి ర్యాలీ నిర్వహించి వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు దాడి అరుణ,అపర్ణ,బుజ్జమ్మ,జ్యోతి, శోభారాణి,కృష్ణవేణి,ధనలక్ష్మి, నాగమణి, పి అంజమ్మజీ ధనమ్మ, లలిత, పరమేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి



మిర్యాలగూడ

**ఎమ్మెల్యేకు అంగన్వాడీల వినతి**

**నవతెలంగాణ- మిర్యాలగూడ**

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే బీఎల్ఆర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి డా.మల్లు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ సమస్యలపై జరగబోయే అసెంబ్లీలో ప్రస్తావించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు .. కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత సౌకర్యం కల్పించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ నాయకులు బొందు పార్వతి, బెజ్జం నాగమణి, స్వరాజ్యం, రషీదా బేగం, గుంటి విజయ, రాధభాయి,వసీమ బేగం, లక్ష్మీ, నాగమ్మ, చంద్రకళ, జ్యోతి, యాదమ్మ, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండ

**దేవరకొండ :** జీవో నెంబర్ 10 ని రద్దుచేసి, అంగన్వాడి ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ. 2 లక్షలు, హెల్పర్లకు రూ. 1 లక్ష కు పెంచి, పెన్షన్, విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవో జారీ చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య కోరారు. దేవరకొండ చింతపల్లి అంగన్వాడీ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ వర్కర్స్ ,హెల్పర్స్ సోమవారం క్యాంప్ కార్యాలయంలోఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్‌యిఐ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేసి, కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని కోరారు.. వినతి పత్రం ఇచ్చిన వారిలో అంగన్వాడీ టీచర్స్ మరియు వర్కర్స్ కె. లక్ష్మి ,మర్రు వెంకటమ్మ ,బి. లక్ష్మి ,బి .వెంకటమ్మ, ఆర్ .పద్మ ,సునీత ,ఎన్ .జానకి, కే. యాదమ్మ, జె. స్వప్న ,పి జ్యోతి ,మోతి తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్

**నకిరేకల్ :**అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీలు సోమవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంకు పన్నాల గూడెం క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వంటపాక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జీవో నెంబర్ 10ని రద్దు చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ. రెండు లక్షలు, హెల్పర్లకు రూ. ఒక లక్షకు పెంచి పెన్షన్, విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పి నాగమణి, ప్రతినిధులు అరుణ, అండాలు, జ్యోతి, చంద్రమ్మ, గౌరమ్మ, అన్నపూర్ణ పాల్గొన్నారు.



మునుగోడు

**మునుగోడు :** జీవో నెంబర్ పదిని రద్దుచేసి రిటైర్మెంట్ బిజినెస్ పెన్షన్ పెంచుతూ వీఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవోను ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య , మునుగోడు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు డిమాండ్ చేశారు . సోమవారం మండలంలోని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక క్యాంపు కార్యాలయం ఎదురుగా మునుగోడు , చింతపల్లి అంగన్వాడీ ప్రాజెక్టు అంగన్వాడీ టీచర్స్ , హెల్పర్స్ తో కలసి సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్పర్లకు పాత పద్ధతిలో ప్రమోషన్స్ ఇవ్వాలని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ గత ప్రభుత్వ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా నాయకురాలు కే రజిత ఆర్ శోభ; సిహెచ్.సువర్ణ, విజయలక్ష్మి ,విగ్నేశ్వరి, సులోచన, ఆర్.శారద, అరుణ, విమలాదేవి, మరియమ్మ సత్తెమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

## చదువుకు పేదరికం అడ్డు కాదు

నవతెలంగాణ-సూర్యాపేట

చదువుకు పేదరికం అడ్డు కాదని విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని హైకోర్టు లైజెన్ ఆఫీసర్ పాలవెల్లి రమేష్ అన్నారు.సోమవారం జెడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థి దశ నుండి ఉన్నత స్థాయికి ఎదిగానని పేర్కొన్నారు. అపూర్వ బధిరుల పాఠశాల పిల్లలకు మొత్తం 53 మంది విద్యార్థులకు సుమారు డెబ్బై వేల రూపాయలు ఖర్చు చేసి పిల్లలకు పంపిణీ చేశానని తెలిపారు. జెడ్పీ బాయ్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గోలి పద్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల బాగుకోసం తన సొంత ఖర్చులతో బ్యాగ్ లు, షఉస్,సాక్సులు,పెన్నులు, ప్యాడ్లు, వాటర్ బాటిల్స్ లను ఇవ్వడానికి ముందుకు వచ్చిన రమేష్ దాన గుణం అభినందనీయమన్నారు.

## పాఠశాలకు బీరువా బహుకరణ అభినందనీయం

నవతెలంగాణ-పెన్‌పహాడ్



పాఠశాలకు బీరువా బహుకరణ అభినందనీయమని మండల విద్యాధికారి రవి అన్నారు. మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు 2005-06 విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు బీరువాను బహూకరించారు. సహాయం అందించడానికి ముందుకొచ్చిన పూర్వ పాఠశాల విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయులు నకిరేకంటి రవి, సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణప్రసాద్, పూర్వ విద్యార్థులు వెంకన్న, సైదులు, జావిద్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

- మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడునెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట



పారిశుధ్య పనులు చేసే మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని తెలంగాణా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులతో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. వేతనాలు అమలుచేయకుండా ప్రభుత్వం తాత్సారం చేయడం మంచిది కాదని ఆయన హెచ్చరించారు. మున్సిపల్ లో పని చేసే అవుట్ సోర్సింగ్ & కాంటాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు.ముఖ్యంగా కాంట్రాక్టు కార్మికులకు ఒప్పంద ప్రకారం 12000వేల రూపాయలల్లో 1600 పి ఎఫ్ పేరుతో కట్ చేసుకొని వాటినీ పీ ఎఫ్ లో జమ చేయకుండా కాంట్రాక్టర్ అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. మరో నాలుగు వందలు కూడా కార్మికుల నుండి కాజేసుతున్నారని విమర్శించారు. ప్రతి పండకు సెలవులు ఇవ్వాలని, సబ్బులు, బట్టలు, చెప్పులు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఓగోటి దశరథ , మురళీ, శివ, వెంకన్న, ఎల్లమ్మ, రాజు, లింగయ్య, డేవిడ్, సాయి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ప్రజా సమస్యల పరిష్కార దిశగా సత్వర చర్యలు చేపట్టాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్.లతతో కలసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని మండలాల తో పాటు మున్సిపాలిటీల లో ప్రజాసమస్యలపై ప్రజావాణి కార్యక్రమం తప్పక నిర్వహించాలని అలాగే అధికారులు తప్పక పాల్గొనాలని ఆదేశించారు. జిల్లా స్థాయి ప్రజావాణిలో ఎక్కువగా భూములపై ఎక్కువ దరఖాస్తులు వస్తున్నందున అట్టి దరఖాస్తులను ఆయా మండల తహశీల్దార్లకు సత్వర చర్యలకు పంపిస్తున్నట్టు తెలిపారు. ప్రజావాణిలో భూ సమస్యలపై 39 దరఖాస్తులు, డీఆర్డీఓ17, డి డబ్ల్యు ఓ 7, ఇతర శాఖలకు సంబంధించి 16, మొత్తం దరఖాస్తులు 79 అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ మధుసూదన్ రాజు, సీపీఓ కిషన్,డిఈఓ అశోక్, డిడబ్ల్యుఓ వెంకటరమణ, సంక్షేమ అధికారులు శంకర్, అనసూర్య, జగదీశ్వర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫాంతో ఆర్థిక అభివృద్ధి

- జిల్లా ఉద్యాన శాఖ అధికారి తీగల నాగయ్య

నవతెలంగాణ-పెన్‌పహాడ్



ఆయిల్ ఫాం సాగుచేసి ఆర్థికంగా అభివృద్ధి పొందవచ్చని జిల్లా ఉద్యాన శాఖ అధికారి తీగల నాగయ్య అన్నారు. డలంలోని పొట్లపహడ్ గ్రామంలో ఆయిల్ ఫాం మెగా ప్లాంటేషన్ ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా ఆయిల్ ఫాం మొక్కలను అదే గ్రామానికి చెందిన రైతు ఎగ్గడి యాదగిరి యొక్క ఐదెకరాల భూమిలో నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయిల్ ఫాం సాగుపై రైతులకు అవగాహన కల్పించి మాట్లాడారు.మార్కెట్‌లో డిమాండ్ ఉన్న అయిల్‌ఫాం తోట నాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం డ్రిప్‌కు,, ఎరువులకు, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందని తెలిపారు. బిందు సేద్యంపై ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం, బీసీ సన్న చిన్న కారు రైతులకు 90శాతం ఇతర కేటగిరి రైతులకు 80శాతం రాయితీ కలదని తెలిపారు.ఎరువులు,అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూ.4200 చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం ఇవ్వబడుతుందని తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో సాగు చేసిన 220 ఎకరాలకు గాను ఎకరానికి 4200 చొప్పున సంబంధిత రైతులఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేయాలి అని తెలిపారు. ఆయిల్ ఫాం సాగులో మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న కూరగాయలను, బంతి, మిర్చి, పత్తి, కందులు, పెసర్లు, వేరుశనగ, బొప్పాయి, అరటి వంటి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. అంతర పంటగా పశు గ్రాసాలను కూడా పెంచి డెయిరీ ఫాం నడిపించుకోవచ్చన్నారు. గొర్రెల, మేకల పెంపకం కూడా చేపట్టవచ్చని, నాటుకోళ్లు కూడా పెంచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉద్యాన అధికారి కన్న జగన్, మండలం వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్, పతంజలి ఆయిల్‌ఫామ్ కంపెనీ జిల్లా మేనేజర్ హరీష్, డివిజన్ మేనేజర్ శశికుమార్, ఏఈఓ సుష్మ, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, రైతులు తూముల ఇంద్రసేనారెడ్డి, తూముల నవీన్, జగన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి యువజన సంఘాల నాయకులను అరెస్టు

నవతెలంగాణ-కోదాడరూరల్



నడిగూడెం మండలంలో గ్రూప్స్, డీఎస్సీ పోస్టుల సంఖ్య పెంచాలని నిరసన చేస్తున్న విద్యార్థి యువజన సంఘాల నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి ఆదివారం అర్ధరాత్రి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.సోమవారం ఉదయం స్టేషన్ వెలుపల డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రకారం డీఎస్సీ పోస్టుల సంఖ్య పెంచాలని అలాగే గ్రూప్ 2 గ్రూప్3 పోస్టుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం డీఎస్సీ సుమారు 23 వేల పోస్టులు భర్తీ చేయాలని, మొత్తం రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ పోస్టులన్నీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి యువజన సంఘాలు పెద్దఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ విద్యార్థి సంఘం నాయకులు మేకల వీరబాబు, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు జమ్మి ఎల్లయ్య, మండల నాయకులు నోసిన అంజి, ఎస్ఎఫ్ఐ నాయకులు కామల్ల ప్రవీణ్ ,గోలి త్రినేష్, తదిరులు పాల్గొన్నారు.

## కోర్టు ఏజీపీగా సంపెడ సుధాకర్ గౌడ్

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా సంపేట సుధాకర్‌ను నియామకం చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు సోమవారం జారీ చేశారు. సుధాకర్ 2007 నుండి న్యాయవాద వృత్తిలో ఉంటూ కక్షిదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా సంపేట సుధాకర్‌గౌడ్ మాట్లాడుతూ గవర్నమెంట్ లీడర్‌గా కేసుల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన నియమాకానికి సహకరించిన మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిలకు కృతజ్ఞతలు తెలిపారు. సుధాకర్ ఎంపిక పట్ల పలువురు బంధువులు మిత్రులు న్యాయవాదులకు అభినందనలు తెలిపారు.

## మతసామరస్యానికి ప్రతీక పీర్ల పండుగ

నవతెలంగాణ-తుంగతుర్తి

మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే పీర్ల పండుగను హిందూ,ముస్లింలు సోదర భావంతో,కుల మతాలకు అతీతంగా అత్యంత వైభవంగా జరుపుకోవడం జరుగుతుందని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన పీర్లను,తుంగతుర్తి మండల కేంద్రంలో ఊరేగింపు నిర్వహిస్తున్న సందర్భంగా ఆ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ మేరకు శత్రువులతో పోరాడి ప్రాణాలు అర్పించిన ముస్లిం వీరుల త్యాగానికి ప్రతీకగా మొహర్రం పండుగను జరుపుకుంటారన్నారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అనిత దంపతులు పీర్ల పండుగకు తన వంతుగారూ. 5000 ఆర్థిక సహాయాన్ని నిర్వాహకులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కుమ్మరి వెంకన్న,కుమ్మరి వీరయ్య,సర్గం సందీప్,ముత్యాల సందీప్,నజీర్,వంగాల ప్రవీణ్,కమల్, హుస్సేన్ కాలనీవాసులు రాజు, దుర్గ ,మల్లయ్య, వెంకటమ్మ, అశోక్ శైలజ, విక్రం, శ్వేత, ఆంజనేయులు, జలవేణి, హరి, కవితా తదితరులు పాల్గొన్నారు.

## 21న ఐఎఫ్‌టీయూ రాష్ట్ర మహాసభ

నవతెలంగాణ-నూతనకల్

ఈ నెల 21న ఇల్లందులో జరుగు తెలంగాణ ప్రగతిశీల ఆటో,మోటార్ వర్కర్స్ ఫెడరేషన్(ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర 5వ మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర రవాణా రంగంలో 25 లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారని వీరికి సంక్షేమ బోర్డు లేకపోవడం లల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేశోజు మధు ,ఆటో, మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు బయ్య సంపత్,నాగార్జున,,పిట్టల ప్రమోద్,జతంగి సైదులు,కూసు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సంకల్ప హాస్పిటల్‌లో అరుదైన శస్త్ర చికిత్స

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని సంకల్ప హాస్పిటల్‌లో సోమవారం అరుదైన శస్త్ర చికిత్స చేసి విజయం సాధించారు. వివరాల్లోకి వెళితే మేళ్లచెరువు మండలం రామాపురం గ్రామానికి చెందిన సైదారావు అనే వ్యక్తికి రోడ్డు ప్రమాదంలో మోకాలులో ఆంటీరియల్ క్రూషియల్ లింగమెంట్ తెగిపోవడం జరిగింది. దీంతో హాస్పిటల్ వైద్యులు అర్థస్కోపిక్ సర్జరీ ద్వారా ఇంప్లాంట్ వేసి లింగమెంట్‌ను సరి చేశారు. కోదాడ పట్టణంలో ఇటువంటి శస్త్రచికిత్స చేసి విజయం సాధించినందుకు హాస్పిటల్ నిర్వాహకులకు వైద్యులకు పలువురు అభినందనలు తెలుపుతున్నారు.ఈ శస్త్ర చికిత్స వైద్యులు సందీప్‌రెడ్డి,

## ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజం

నవతెలంగాణ-నూతనకల్

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజమని ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల ప్రాథమికోన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయు, ఉపాధ్యాయరాలకు శాల్వాలతో సన్మానం చేసి పుష్ప గుచ్చం ఇచ్చి వీడుకోలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృత్తిని నిబద్ధతితో పని చేస్తే గుర్తింపు లభిస్తుందన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండి అజీమోద్దీన్, జలగం క్రాంతి ప్రభ మాగులూరి పద్మావతి మన్నూరి నాగన్న బొడ్డుపల్లి శ్రావణ్ కుమార్, పాఠశాల సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది అన్నపూర్ణ సోమలక్ష్మి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లం స్వాధీనం- ద్విచక్ర వాహనం సీజ్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన కందిబండ చంద్రశేఖర్ సారా తయారీ కోసం 100 కేజీల నల్ల బెల్లం చేరవేయడానికి తీసుకెళుతుండగా స్థానిక కొత్త బస్టాండ్ వద్ద బెల్లం స్వాధీనం చేసుకుని ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసినట్లు సీఐ నాగార్జునరెడ్డి తెలియజేశారు.దాడుల్లో ఎస్సై జగన్మోహన్‌రెడ్డి, సిబ్బంది నాగరాజు, రవికుమార్, నవీన్, గోపిరెడ్డి పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై కఠినంగా వ్యవహరిస్తాం

నవతెలంగాణ-కోదాడరూరల్



సైబర్ మోసగాళ్ల వల్ల మోసాలకు గురికావొద్దని పట్టణ సీఐ రాము అన్నారు. సోమవారం పట్టణంలోని సుగుణ కళాశాలలో సైబర్ నేరాలపై పోలీసు కళాజాతా ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురికావొద్దన్నారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దన్నారు. మోసాలపై 1930 టోల్ ఫ్రీనెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు.అనంతరం పోలీసు కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చారి, సుగుణ కాలేజ్ ప్రిన్సిపాల్ ధనీష్, పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ యాకూబ్, కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య, గోపి, కృష్ణ,చారి, నాగార్జున, విద్యార్థినులు పాల్గొన్నారు.

## అమ్మమాట...అంగన్వాడీ బాట

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని లింగగిరి సెక్టార్‌లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్న సెక్టారు సూపర్వైజర్ హేమాదేవి మాట్లాడుతూ రెండున్నరేండ్లు దాటిన చిన్నారుల పేర్లను అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేయించుకోవాలన్నారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి బోధించే విద్య అందించే సేవల గురించి సూపర్వైజర్లు,టీచర్లు తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిక్కుళ్ళ గోవింద్, పంచాయతీ కార్యదర్శి సోనేరు పాఠశాల కమిటీ చైర్మన్ సైదమ్మ అంగన్వాడీ టీచర్లు, జరీనా భేగం, స్రవంతి, మీరాబి, ఆయాలు, గర్భిణులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్** : ఈనెల 15 నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న అమ్మబడి అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా హుజూర్‌నగర్ ఐసీడీఎస్ పరిధిలోని మూడు 3,5,7,10 కేంద్రాల అంగన్వాడి టీచర్లు కే.సునీత ఆకుల రజిని ఇట్టి మల్ల రేణుక మీసాల నాగమణి ఆధ్వర్యంలో ఆయాకేంద్రాల పరిధిలో ర్యాలీలు నిర్వహించి ప్రచారం చేశారు రెండున్నర సంవత్సరాలు దాటిన ప్రతి చిన్నారిని అంగన్వాడీకేంద్రంలో చేర్పించాలన్నారు ఆంగ్లమాధ్య విద్యాబోధనతో పాటు రుచికరమైన ఆహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూపీఎస్ నెంబర్‌వన్ ప్రధానోపాధ్యాయురాలు ఉదారి రమ, ఉపాధ్యాయులు షర్మిల, తారక గ్రామపెద్దలు, స్వయంసహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## గోల్డెన్ జూబ్లీ వేడుకలకు మంత్రి,ఎమ్మెల్యేకు ఆహ్వానం

నవతెలంగాణ-కోదాడరూరల్



ది కోదాడ లారీ అసోసియేషన్‌ను స్థాపించి 50 వసంతాలు అవుతున్న సందర్భంగా ఆగస్టు 5న పట్టణంలో ఘనంగా జరిగే గోల్డెన్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలంటూ మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని ది కోదాడ లారీ అసోసియేషన్ నాయకులు హైదరాబాదులోని వారి నివాసంలో అధ్యక్షులు కనగల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి వేడుకలకు సోమవారం ఆహ్వానించారు.ఉమ్మడి రాష్ట్రంలోనే ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన కోదాడ లారీ అసోసియేషన్ వేడుకలకు ఆల్ ఇండియా, సౌత్ ఇండియా నాయకులు, ముఖ్యంగా ఏపీ, తెలంగాణ నుంచి ప్రముఖులు హాజరవుతున్నట్లు వారి దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే తప్పనిసరిగా వేడుకలకు హాజరవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకటనారాయణ, తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మెన్,ది కోదాడ లారీ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు రామినేని శ్రీనివాసరావు, అసోసియేషన్ అధ్యక్షులు కనగల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తూనం కృష్ణ, కోశాధికారి యలమందల నరసయ్య, జిల్లా సలహాదారులు విలాసకవి నర్సరాజు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు చేపట్టాలి

- డీఎంహెచ్ఓ కోటాచలం

నవతెలంగాణ-మునగాల



గ్రామాలలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి నివారణకు తక్షణమే పారిశుధ్యపనులు చేపట్టాలని డీఎంహెచ్ఓ కోటాచలం అన్నారు. సోమవారం ఆయన మండలప రిధిలోని తాడువాయి గ్రామంలో కొనసాగుతున్న వైద్య శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. గ్రామ కూడలిలో వర్షపు నీరు రోజుల తరబడి నిల్వ ఉండటం ద్వారా దోమలు వ్యాప్తి చెంది గ్రామస్తులు సీజనల్ వ్యాధికి గురవ్వుతారని అ న్నారు.గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్ల వెంట డ్రయినేజీ లేకపోవడం వల్ల వర్షపు నీరు రోజుల తరబడి నిల్వ ఉంటుందన్నారు.దీనికి తోడు వాటర్ లీకేజీలు ఉన్నట్లు గ్రామస్తులు తమ దృష్టికి తెచ్చారన్నారు.దోమల వ్యాప్తి నివారణకు వైద్యశాఖ ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. అనంతరం మునగాల మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.మండలవ్యాప్తంగా గ్రామాల్లో వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు సీజనల్ వ్యాధులపై ఇంటింటి సర్వే నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీ పీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య,జిల్లెపెల్లి వెంకటేశ్వర్లు,డాక్టర్లు శ్రీశైలం, వైష్ణవి, పీహెచ్ఎన్ శారద, వైద్య సిబ్బంది లింగం రామకృష్ణ, లింగయ్య,సుచరిత, మమత, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## దోమల నివారణకు చర్యలు కట్టుదిట్టం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

వానాకాలం కావడంతో పంచాయతీలలో పంచాయితీ కార్యదర్శులు దోమల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. కాళీ స్థలాల్లో నిలిచిన నీటిలో దోమల లారీయలపై బ్లీచింగ్ పౌడర్, హైడ్రోక్లోరైడ్ పిచికారీ చేశారు.గ్రామాల్లో, తండాలలో ఖాళీ స్థలాలు మురుగు కాలువలు దోమలు వృద్ధి చెందకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. మండలంలో 29 పంచాయతీలలో వర్షాలు కురుస్తుండడంతో పల్లెల్లోనీ ఇండ్ల మధ్య ఉన్న ఖాళీ స్థలాలలో వాన నీరు నిలువ ఉంటుందడంతో సీసీరోడ్ల నిర్మాణంతో డ్రైనేజీ కాలువలు కొన్ని గ్రామాలలో లేకపోవడంతో నీళ్లు ఈనికి పోయే పరిస్థితి లేకపోయింది. దీంతో నీటి నిలువలు దోమలకు నిలయంగా మారుతున్నాయి. దీంతో ప్రజలు దోమల మోతతో ఇబ్బందులు పడుతుంటారు. దీనికి తోడు వాటి వల్ల విష జ్వరాలు ముఖ్యంగా మలేరియా, టైఫాయిడ్, గున్యాజరం, డెంగ్యు వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. వీటి నివారణకు వివిధ గ్రామాలలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఇప్పటినుంచే చర్యలు ముమ్మరం చేశారు. వార్డుల్లో ఎక్కడ ఖాళీ స్థలాల్లో నీరు నిలువ ఉన్న వాటిల్లో దోమల నివారణ మందు పిచికారి చేస్తున్నారు. గ్రామాల్లో దోమలు పెరగకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నామని గ్రామపంచాయతీ కార్యదర్శులు పేర్కొంటున్నారు.గ్రామాల్లో దోమల నివారణకు ఎప్పటికప్పుడు చర్యలు పంచాయితీ కార్యదర్శులు గ్రామాలలో తీసుకుంటున్నారు.

## చేనేత హస్తకళా వస్త్ర ప్రదర్శనను ఆదరించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని వర్తక సంఘ భవనంలో ఏర్పాటుచేసిన చేనేత హస్తకళా వస్త్ర ప్రదర్శనను ఆదరించాలని నిర్వాహకులు ముద్దాడ దుర్గాప్రసాద్ కోరారు. సోమవారం పట్టణంలోని వర్తక సంఘ భవనంలో చేనేత హస్తకళ వస్త్ర ప్రదర్శనకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. కళాభారతి చేనేత హస్తకళ మేళ ఈనెల 21వ తారీకు వరకు నిర్వహిస్తామని తెలియజేశారు.మేళాలో ఖాదీ షర్ట్స్, ఖాదీ టాప్స్, జైపూర్ బెడ్ షీట్స్, హైదరాబాద్ టాప్స్, మంగళగిరి డ్రెస్ మెటీరియల్స్, చీరాల శారీస్, డ్రెస్సెస్, వీటితోపాటు వన్ గ్రామ్ జ్యువెలరీ, బ్యాంగిల్స్, వరంగల్ ఐటమ్స్, లేడీస్‌కి కావలసిన చిన్న చిన్న వంట సామగ్రి లభిసాతయన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆర్.ప్రసాద్‌రావు, సమీర్ కోటేశ్వరరావు, సోనాల్ ,విగ్నేష్, మల్లేశ్వరి, మక్బన్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారులను బాగు చేయాలి

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని పల్లెల నుండి మండలకేంద్రాలను కలుపుతూ పంచాయతీరాజ్ శాఖ నిర్మించిన గ్రామీణ రహదారులు శిథిలావస్థకు చేరి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దశాబ్దాలుగా మర మ్మత్తులకు నోచుకోక బీటి పూర్తిగా తొలగిపోయి కంకరతేలడంతో ద్విచక్ర వాహనాలు,ఆటోలు,స్కూల్ బస్సులు వర్షం వచ్చిందంటే గుంతలు తెలియక తీవ్ర ఇబ్బంది చేరుకుంటారు. నీరు నిల్వ ఉండడంతో పెద్దపెద్ద గుంతలు పడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కృష్ణాతండా, గుర్రంపోడుతండా, భీమ్లాతండా, భోజ్యతండా, రామచంద్రపురం తండా గ్రామాలను కలిపే రహదారులు పూర్తిగా దెబ్బతున్నాయి. ఇప్పటికైనా సంబంధందిట అధికారులు, ప్రజాప్రతినిధులు రహదారుల మరమ్మతు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను డిమాండ్ చేశారు. సోమవారంఆ సంఘం ఆధ్వర్యంలో స్థానికంగా గల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. జీవో నెంబర్ 10ని వెంటనే రద్దు చేయాలని, ఎన్నికల సమయంలో అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.అంగన్ వాడీల సమస్యల పరిష్కారానికి పెద్దఎత్తున పోరాటాలు సాగిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు సైదులు, అంగన్‌వాడీలు లింగమ్మ, లీలాబాయ్, విజయలక్ష్మి, రాజ్యలక్ష్మి, మంజుల, కుమారి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల ఐదు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

చిల్పకుంట్ల మిషన్ భగీరథ ప్లాంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాలను గత ఐదు నెలల నుండి చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి మొగుళ్ళ గోపాల్ లు అన్నారు.సోమవారం మిషన్ భగీరథ కార్మికులతో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనకల్ మండలం చిల్పకుంట్ల గ్రామంలోని మిషన్ భగీరథ ప్లాంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్ గత 7 ఏళ్ల నుండి ఈ రంగంలో పని చేస్తున్నారు. కనీస వేతనాలు అతి తక్కువగా చెల్లిస్తున్నారు. ఇవి కూడా నెల నెల ఇవ్వకుండా ఐదు నెలలు లేదా ఆరు నెలల వరకు చెల్లించకపోవడంతో ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు ఆ యూనియన్ ఉపాధ్యక్షులు కూసు ఉప్పలయ్య, కటకం సైదులు, గంట రామకృష్ణ, డి.మహేష్,గంట సైదులు, ప్రవీణ్,ఉపేందర్,బత్తుల గురువయ్య ,రచ్చ రాము పాల్గొన్నారు.

## పీర్ల పండుగను ప్రభుత్వ ఖర్చులతో నిర్వహించాలి

నవతెలంగాణ- తిరుమలగిరి

పీర్ల పండుగను ప్రభుత్వ ఖర్చులతో నిర్వహించాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో తొమ్మిది రోజులు నిర్వహించే సవర్ల పండగ కు సుమారు లక్ష యాభై వేల రూపాయల ఖర్చు వస్తుందని, ఈ ఖర్చును తిరుమలగిరి శాలివాహన సంఘం అనగా కుమ్మరులు ఈ పండుగను అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో వారి సొంతం ఖర్చుతో నిర్వహిస్తున్నారు. వారికి పండుగ నిర్వహణ భారంగా మారుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పాలవెందల ముత్తయ్య, మల్లయ్య, కొండయ్య, వెంకన్న, యాదగిరి, నరేష్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
3
మంగళవారం | జులై 16, 2024 | www.navatelangana.com

## మొహర్రం వేడుకలలో ప్రభుత్వ విప్ అయిలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట పట్టణంలోని 12వ వార్డులో మొహరం వేడుకల్లో ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు.పవిత్ర యుద్ధంలో అమరులైన మహమ్మద్ అసైన్, హుస్సేన్ అన్నదమ్ముల అమరుల జ్ఞాపకార్థం నిర్వహించే ఈ పండుగలో హిందూ ముస్లిం కలిసి ఘనంగా నిర్వహించుకుంటూ శాంతికి, మత సామరస్యానికి ప్రతీకగా ఈ వేడుక జరుపు కుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి భరత్, ముఖ్యర్ల మల్లేశం, సీపీఐ నాయకులు బబ్బురి శ్రీధర్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



## అండర్‌ట్రయల్ రివ్యూ కమిటీ సమావేశం

నవతెలంగాణ-భువనగిరి



జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు అండర్ ట్రయల్ రివ్యూ కమిటీ సమావేశాన్ని సోమవారం భువనగిరిలో నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లావ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులలో ముద్దాయిలుగా ఉండి వివిధ జైళ్లలో విచారణ ఎదుర్కొంటున్న ఖైదీలుగా ఉన్న వారి కేసులను త్వరితగతిన పరిష్కరించడానికి,సదరుకేసులలో చట్టపరంగా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో కొన్ని తీర్మానాలు కూడా చేశారు.ఈ సమావేశంలో యాదాద్రిభువనగిరి అదనపు కలెక్టర్ పి.బెన్‌షాలోమ్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.రాజేష్ చంద్ర పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు రిటైర్మెంట్ బెన్‌ఫిట్స్ పెంచి ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

అంగన్వాడీ టీచర్లకు రూ.ఐదు లక్షలు, అంగన్వాడీ ఆయాలకు రూ.2లక్షల రిటైర్మెంట్ బెన్‌ఫిట్స్ పెంచి ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం అన్నారు.సోమవారం సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించగా స్పందించి ఎమ్మెల్యే సమస్యను వివరించగా ఫోన్‌లో మాట్లాడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏండ్ల తరబడి గ్రామాల్లో ,పట్టణాల్లో అంగన్వాడీ టీచర్లు,ఆయాలు పిల్లలకు విద్యతో పాటు ప్రభుత్వాలు ఇస్తున్న పౌష్టికాహారాన్ని సమయానికి పిల్లలకు గర్భిణులకు అందిస్తూ వారి ఆరోగ్యాన్ని కాపాడుతున్నారన్నారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా వేతనాలు చెల్లించకపోగా కార్మిక చట్టాలు అమలు చేయడం లేదని రాష్ట్ర ప్రభుత్వం గత సమ్మె సందర్భంగా అధికారంలోకి వస్తే రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచి అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలివేరు రమాకుమారి, నాయకులు రుక్మిణి ,భాగ్య ,భువనేశ్వరి, నాయకులు సునంద, శాంతా లక్ష్మీబాయి, పద్మబాయి,లక్ష్మీ పాల్గొన్నారు.



భువనగిరిలో..



యాదగిరిగుట్టలో...

యాదగిరిగుట్ట : అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు సమ్మె సందర్భంగా ప్రభుత్వమిచ్చిన హామీని అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు.యాదగిరిగుట్ట పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇంటిఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీఉద్యోగులు 24 రోజులుగా సమ్మె చేశారని, అప్పటి ప్రభుత్వం, అధికారులు చర్చలు జరిపి రూ.5లక్షలు టీచర్లకు, రూ.2లక్షలు ఆయాలకు రిటైర్మెంట్ బెన్‌ఫిట్స్ ఇవ్వాలని డిమాండ్స్ పెట్టగా రూ.2 లక్షలు అంగన్వాడీ టీచర్లకు ,ఆయాకు లక్ష రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని, వాటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు.65 ఏండ్ల వరకు అంగన్వాడీ కేంద్రానికి సేవ చేసిన ఉద్యోగులకు కనీస గౌరవ మర్యాదలలో కూడిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం దొంగచాటుగా ఇచ్చిన జీవో నెంబర్ 10 ప్రకారం టీచర్లకు రూ.లక్ష, ఆయాలకు రూ.50 వేలు ఇస్తామని, బీఆర్ఎస్ విధానాన్ని అమలు చేస్తామని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పున్నదని,ఇది సరికాదన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచే వరకు పోరాటం కొనసాగుతుందని తెలియజేశారు. ధర్నా నంతరం ఎంఎల్ఏ అందుబాటులో లేకపోవడంతో ఫోనే ద్వారా మాట్లాడి రాష్ట్ర ముఖ్యమంత్రికి ఉత్తరం రాసి సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సిలువేరు రామకుమారి అంగన్వాడీ యూనియన్ నాయకులు రమ,శోభ, సునీత, మాధవి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

- ప్రజావాణి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి
- కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ప్రజల సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజావాణి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని కలెక్టరు హనుమంత్ కే జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేటు సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 65 ఫిర్యాదులను స్వీకరించారు.రెవెన్యూ శాఖ 50, ఎస్‌సీ సంక్షేమ శాఖ 2, మహిళా శిశు సంక్షేమ శాఖ 3, వ్యవసాయ శాఖ 2, జిల్లా పరిషత్, పరిశ్రమల శాఖ, ఉపాధి కల్పన శాఖ, సర్వే ల్యాండ్ రికార్డు శాఖ, భువనగిరి మున్సిపాలిటీ, పౌర సరఫరాలు శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, గృహ నిర్మాణం శాఖ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు పి. బెన్‌షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు జయశ్రీ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ పార్థసింహారెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సాయిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎం



బీఆర్ఎస్‌మండల అధ్యక్షులు బీసుచందర్‌గౌడ్ బామ్మర్ది మద్దెలసాయికి ఇటీవల యాక్సి డెంట్ కావడంతో కావడంతో తలకు తీవ్రమైన గాయమైంది. హైదరాబాదంలోని పవన్‌సాయి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు.సోమవారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్ష మయ్యగౌడ్ సాయిని పరామర్శించారు.డాక్టర్లను అడిగి పరిస్థితిని తెలుసుకున్నారు. కుటుంబసభ్యులకు ఆయన మనోధైర్యం చెప్పారు.ఆయన వెంట లోడి శ్రీను ఉన్నారు.

## శాస్త్రీయ విద్యా విధానానికై పోరాడాలి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



విద్యార్థులలో మూఢత్వాన్ని నిర్మూలించేందుకు శాస్త్రీయ విద్యా విధానాన్ని అలవర్చుకోవాలని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ రెండో రోజు వెన్నెల కాలేజీలో ఆడిటోరియంలో జరుగుతున్న విద్యా, వైజ్ఞానిక శిక్షణా తరగతుల్లో 'శాస్త్రీయఆలోచన' అనే క్లాసును బోధించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మూఢ నమ్మకాలు విడవాలని, వాటికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడా లన్నారు. శాస్త్రీయ భావాలను అలవర్చుకుంటే సైంటిఫిక్ ఆలోచనలతో ముందుకెళ్తారని పేర్కొన్నారు. విద్యలోకి మూఢత్వ భావజాలాలని తీసుకువచ్చి తరగతిగదిని కలుషితం చేసే ప్రయత్నాలు విరమించుకోవాలని కోరారు.నీట్ పేపర్ లీకేజీ కేంద్ర ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో ఆడుకుందనున్నారు.నీట్ లీకేజీ పాల్పడిన వారికి వెంటనే శిక్షించి నీట్ పరీక్షలు మళ్ళీ నిర్వహించి విద్యార్థులను ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతలశివ, లావణ్య రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేములనాగరాజు, కాసులనరేష్, ఈర్లరాహుల్,జిల్లా కమిటీసభ్యులు శ్రీనివాస్,ఉదయ్,జగన్, ఉదయ్, కార్తీక్,నరేందర్ పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తాళ్లసింగారం 2వ వార్డులోని ప్రాథమిక పాఠశాలలో 13 ఏండ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉండి నాణ్యమైన బోధన అందించిన ఉపాధ్యాయులు కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డి, రేగట్టె రాజిరెడ్డిలు బదిలీపై వెళ్తున్న సందర్భంగా సోమవారం పాఠశాలలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు వారికి పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బత్తుల రాజ్యలక్ష్మీ, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్, దొనకొండ మంజుల, జంపాల కృష్ణ, సుక్క కృష్ణ, దొనకొండ కృష్ణ, నల్ల గణేశ్, కొసనం రాకేశ్‌రెడ్డి, ఊదరి నర్సింహ, బత్తుల అంజయ్య, బొంగు రాజు, వెంకటేశ్, నందగిరి నరేశ్, సుంకరమోని శ్యామ్‌ప్రసాద్, నల్ల చంద్రశేఖర్, బత్తులరాజు, సరిపెల్లి నర్సింహ, బొంగు గణేశ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వబడులను అందరం కలిసి కాపాడుకోవాలి

- బెస్ట్ సేవా సొసైటీ వ్యవస్థాపకులు బుక్కా ఈశ్వరయ్య

నవతెలంగాణ-రామన్నపేట



పేద విద్యార్థులు మాత్రమే చదువుకునే ప్రభుత్వ పాఠశాలలను అందరం కలిసి ఏదోరకమైన చేయితనందిస్తూ కాపాడుకోవాల్సిన అవసరం ఉందని బెస్ట్ సేవాసొసైటీ వ్యవస్థాపకులు బుక్కా ఈశ్వరయ్య అన్నారు. సోమవారం మండలములోని కక్కిరేణి గ్రామంలో బెస్ట్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో పీవీపీఎంరావు మెమోరియల్, పీకే మెహర్ (యూఎస్ఏ) వారి సహకారంతో కక్కిరేణి గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు భోజన ప్లేట్స్, ఉపయోగకరమైన స్టేషనరి సామగ్రి, అంగన్‌వాడీ చిన్నారులకు ఆట వస్తువుల కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెస్ట్ సేవా సొసైటీ నాలుగేండ్ల నుండి విద్య, వైద్య, ఉపాధి సామాజిక చైతన్య అంశాల పట్ల అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో ప్రయివేట్‌బడుల కంటే దీటుగా ప్రభుత్వ బడుల పరిరక్షణ కోసం మా సొసైటీ ఆధ్వర్యంలో వివిధ రకాల సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.45 ఏండ్ల కింద తాను ఊరిని వదిలి వ్యాపార రీత్యా ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న, అయినప్పటికీ ఊరుపై ఉన్న మమకారంతో ఉన్న ఊరికి ఏదో ఒక రకంగా సేవ చేయాలనే సంకల్పం దృఢంగా ఉండడం మూలంగానే బెస్ట్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో అందరినీ కలుపుకుంటూ ఇంకా అనేక రంగాలలో అభివృద్ధి కొరకు గ్రామంలో అనేక అవకాశాలను కల్పించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెస్ట్ సేవా సొసైటీ చైర్మెన్ కర్నాటి వెంకటేశ్వర్లు, ఆర్గనైజర్ వేముల సైదులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ చిల్ల ప్రేమలత, ప్రభావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, రాజన్‌బాబు, భద్రయ్య, గణేష్, గోపాల్‌రెడ్డి, కృష్ణ రాజు, రమేష్, శివకుమార్, స్వప్న అంగన్వాడీ టీచర్స్ గోవర్ధనమ్మ యశోద, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

## భయంతోనే ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-బొమ్మలరామారం

భయంతోనే సీఎం రేవంత్‌రెడ్డి ముందస్తు అక్రమ అరెస్టులు చేశారని బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు ధీరావత్ బాల్‌సింగ్‌నాయక్ అన్నారు. సోమవారం నిరుద్యోగులు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతుంటే అక్రమ అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ ప్రధానకార్యదర్శి మానుకరాజుయాదవ్,బాదిని నిఖిల్ గౌడ్,ఆడిజెర్ల వెంకటేష్, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ ధీరావత్ లక్ష్మణ్, మోతె మదన్ పాల్గొన్నారు.



## 19న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఈ నెల 19న యాదగిరిగుట్ట లక్ష్మీఫంక్షన్‌హాల్‌లో జరుగబోయే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం యాదగిరిగుట్ట మండల కేంద్రంలో లక్ష్మీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసినరాష్ట్ర, జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ ముందుకు సాగుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి, మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలను ఆహ్వానించబోతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాదిగ, మాదిగ ఉపకులాల వారితో పాటు, మేధావులు, విద్యావంతులు, కళాకారులు, ఉద్యోగస్తులు, లాయర్లు, వివిధ రంగాల ప్రముఖులు హాజరు అవుతున్నారని చెప్పారు.అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ కండువా కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులిజాల గెలువయ్య, మంచాల యాదగిరి, జిల్లా అధ్యక్షులు కూరేళ్ల రమేష్ మాదిగ, లాయర్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ డప్పు వీరస్వామి, బొట్ల శంకర్, భూషి మహేష్, చిరంజీవి, బొట్ల శ్రీనివాస్, బైరపాక నాగరాజు, క్యాసగల్ల రమేష్, సంగి స్వామి, గుర్రం మహేందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని వినతి

నవతెలంగాణ-తుర్కపల్లి

మండలంలోని దత్తాయపల్లిలో భూములు కోల్పోయిన రైతులు తమకు మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. స్పందించిన తహసీల్దార్ మాట్లాడుతూ విషయం కలెక్టర్‌కు పంపించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వినతిపత్రం అందజేసిన వారిలో దత్తాయపల్లి మాజీ ఎంపీటీసీ గిద్దె కర్నాకర్, రైతులు, గ్రామస్తులు ఉన్నారు.

## దరఖాస్తు గడువు పొడగింపు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

2024-25 విద్యా సంవత్సరానికి గాను న్యాయవాద వృత్తిలో (03) సంవత్సరముల శిక్షణ కొరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని యస్ సి కులములకు చెందిన న్యాయవాద పట్టభద్రుల నుండి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, యాదాద్రి భువనగిరి జిల్లా తరపున దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాలు అభివృద్ధి అధికారి జయపాల్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. శిక్షణకు న్యాయశాస్త్రంలో డిగ్రీ ఉత్తీర్ణులై, తల్లిదండ్రుల వార్షిక ఆదాయంరూ.2.00 లక్షలకు మించని ఎస్సీ అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు.శిక్షణా కాలంలో నెలకు రూ.3,000 చొప్పున స్టైఫండ,పుస్తకముల, కంప్యూటర్, ఫర్నీచర్, లాయర్ డ్రస్ కొనుగోలు కొరకు ఒకసారి మాత్రమే రూ.50,000 చెల్లించబడునని పేర్కొన్నారు.దరఖాస్తు గడువు పొడిగించినట్లు తెలిపారు. జూలై 31వ తేదీలోపు ఆన్‌లైన్ (https:// telanganaepass.cgg.gov.in) నందు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు పూర్తి బయోడేటాతో పాటు కులం, ఆదాయం మీ సేవా ద్వారా పొందినవి అయి ఉండవలెను, పదవ తరగతి నుండి డిగ్రీ వరకు, ఎల్ఎల్‌బీ మార్కుల జాబితాతో పాటు బార్‌కౌన్సిల్ నమోదు (తప్పనిసరిగా) పత్రాలతో జిల్లా షెడ్యూల్ కులాలుఅభివృద్ధి కార్యాలయంలో 31.07.2024. సా.5.00 గంటలలోపు సమర్పించాలని కోరారు.

# సుజాత ఆశయ సాధనకు కృషి చేయాలి



నవతెలంగాణ-చౌటుప్పల్

గోపగోని సుజాత ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా కోరారు.సోమవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో సీపీఐ(ఎం) మున్సిపల్ కమిటీ సభ్యురాలు, చౌటుప్పల్ మేజర్ గ్రామ పంచాయతీ 16వ వార్డు మాజీ మెంబర్ సుజాత రెండో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు సుజాత స్థూపం వద్ద పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం పాషా మాట్లాడుతూ సుజాత వార్డు మెంబర్‌గా ఉన్న కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషిచేశారని కొనియాడారు.మహిళా సంఘం సభ్యురాలిగా ఉండి మహిళల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషిచేశారన్నారు. అమరుల త్యాగాలు ఎప్పటికీ వృథా కావన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహ, జిల్లా కమిటీ సభ్యురాలు అవ్వారు రామేశ్వరి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్, 9వ వార్డు కౌన్సిలర్ దండ హిమబిందుఅరుణ్‌కుమార్, మున్సిపల్ కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల ధర్మయ్య, నాయకులు బత్తుల లక్ష్మయ్య, అవ్వారు గోవర్ధన్, బత్తుల దాసు, ఉష్కాగుల రమేశ్, శ్రీను, ఎమ్‌డి.ఖయ్యూమ్ పాషా, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, బత్తుల రమేశ్, తొర్పునూరి మల్లేశ్, వెల్తూరి జంగయ్య, ఎమ్‌డి.ఖాశీం, మనోజ్‌కుమార్, గంట శంకర్‌రెడ్డి, మహేశ్, లక్ష్మయ్య, స్వామి, శంకర్, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు పురపాలక సంఘ కార్యాలయానికి సంబంధించి ఇంటి పన్నులు గాని,నల్లాబిల్లులు గాని,ట్రేడ్ లైసెన్సులు గాని చెల్లించమని అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వస్తున్నట్లు కార్యాలయం దృష్టికి వచ్చిందని మున్సిపల్ కమిషనర్ బి. శ్రీకాంత్ అన్నారు.సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఇంటి పన్ను,నల్లాబిల్లులు, ట్రేడ్ లైసెన్సు పన్నులు చెల్లింపు చేయుటకు డబ్బులు పంపమని కోరినచో డబ్బులు పంపొద్దన్నారు.

## విద్యార్థులకు పెన్నులు, నోట్ బుక్స్,షూ పంపిణీ

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూర్ మున్సిపాలిటీలోని గాంధీనగర్ మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పుట్టినరోజును పురస్కరించుకొని సోమవారం యూత్ కాంగ్రెస్ మాజీ పట్టణమండల అధ్యక్షుడు మెంట.నగేష్ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, షూలు మోత్కూర్ మున్సిపల్ చైర్మెన్ కవితా లక్ష్మీనర్సింహారెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా మెంట నగేష్ మాట్లాడుతూ నోట్‌బుక్స్, షూ పంపిణీ చేస్తున్నప్పుడు పసిపిల్లల కళ్ళల్లో ఆనందం ఎన్నికోట్లు ఖర్చు పెట్టినా తిరిగిరాదన్నారు. త్వరలో పాఠశాలలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తా అన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ కవిత మాట్లాడుతూ ఇలాంటి సేవలు చేయాలని ఆలోచన రావడం గొప్ప వరమని మెంట నగేష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కూరెళ్ళ కుమారస్వామి, జిల్లా నాయకులు అవిశెట్టి అవిలమల్లు,.పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రుగౌడ్, పాఠశాల చైర్మెన్ మంగమ్మ, సీనియర్ నాయకులు కూరెళ్ళ శ్రీరాములు,మెంట నర్సింహ, మెంట శ్రీశైలం,కూరెళ్ళ యాదయ్య, కూరెళ్ళఫక్కీర్,సుంకిశాల యాదగిరి, నరేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని బంగారి గడ్డలోని ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు గంజి మారయ్య తెలిపారు.స్కూల్ అసిస్టెంట్ నెల్లంటి నాగమణి చిన్నకుమారుడు రాము 36వ జన్మదినం సందర్భంగా సోమవారం పట్టణకేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో 320 మంది విద్యార్థులకు రూ.7500 విలువైన గ్లాసులను పంపిణీచేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మారయ్య మాట్లా డుతూ పేద విద్యార్థులకు గ్లాసులను పంపిణీచేసిన నాగమణి టీచర్‌ను అభినం దించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, భద్రమ్మ, రమాదేవి, వసంత, జానకి, రమణి, వేణు, పాఠశాలల చైర్మెన్లు లలిత, ఎమ్‌డి. నయీమ్ పాల్గొన్నారు.



## ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని జాల గ్రామానికి చెందిన మొగిలి లచ్చయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ ప్రతినిధులు మృతునికుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గుంటి మధుసూదన్‌రెడ్డి, నరేశ్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ డబ్బులు చెల్లించాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలంలోని గ్రామీణ ఉపాధి హామీ పనులలో పనిచేస్తున్న కూలీలకు పెండింగ్ వున్న బిల్లులను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆలేరు ఎంపీడీవో సత్యఆంజనేయ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు బొమ్మకంటి లక్ష్మీనారాయణ మాట్లాడారు.రెండు,మూడు నెలల నుండి గతంలో పనిచేసిన ఉపాధికూలీలకు బిల్లులు చెల్లించాలని, బిల్లులు రావాల్సిన వాళ్లు చాలా మంది ఉన్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనులను నిర్వీర్యం చేసే కుట్రకు పూనుకుందని విమర్శించారు.ఆ కారణంగానే కూలీలకు డబ్బులు సకాలంలో చెల్లించడం లేదన్నారు.ఆన్లైన్ పద్ధతిలో వెంటనే ఉపాధి కూలీలకు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో మిట్ట భిక్షపతి, ఉపాధి కూలీలు నాగులు, మేకల భిక్షపతి,మిట్ట లలిత, అంజమ్మ చెక్కిల గౌరమ్మ, జూకంటి విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | జులై 16, 2024 | www.navatelangana.com

## బాధితునికి సెల్ ఫోన్ అప్పగింత

**నవతెలంగాణ -పెద్దవూర**




తిరుమలగిరి సాగర్‌కు చెందిన ఐతగోని శ్రవణ్ 14 నెలలు కింద పెద్దవూర మండలం లోని పులిచర్ల గ్రామంలో సెల్ ఫోనును పోగొట్టుకున్నాడు. 14 నెలలు అయినప్పటికీ ఆదివారం రోజు రోజునా శ్రవణ్ మొబైల్ ను సీఈఐఆర్ ద్వారా ట్రేస్ చేసి ఫోన్‌ను పట్టుకొని తిరిగి శ్రవణ్ కు అప్పగించారు. దీంతో శ్రవణ్ ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి ఎస్ఐ తమకు ఉండడం చాలా సంతోషం అని తెలిపారు.

## పార్టీ బలోపేతనానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**నవతెలంగాణ -మునుగోడు**

సీపీఐ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి చాపల శ్రీను కోరారు. సోమవారం మండలంలోని చల్మెడ గ్రామంలో గ్రామ శాఖ సమావేశం పగిళ్ల యాదయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు అర్హులైన వారికి ఇండ్లు ఇవ్వాలని, తెల్ల రేషన్ కార్డులు లేనివారికి వెంటనే ఇవ్వాలని, గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ కార్యదర్శిగా. నందిపాటి అశోక్ సహాయ కార్యదర్శిగా పగిళ్ల యాదయ్య గాలయ్య. ఐదుగురు కార్యవర్గంతో కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు బిలాలు మండల సహాయ కార్యదర్శి బి యాదయ్య ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సతీష్ బు కుమార్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు దశరథ శ్రీపతి గాలయ్య అశోకు తదితరులు పాల్గొన్నారు.

# మురికికాల్వల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం,చెట్లను తొలగించాలి




**నవతెలంగాణ-వలిగొండ**

వలిగొండ పట్టణంలో వెలువర్తి రోడ్డు నుండి పాత తహసీల్దార్ కార్యాలయం వెళ్లే దారిలో మురుగుకాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ,కాల్వకు ఇరువైపులా పెరిగిన పిచ్చిచెట్లను వెంటనే తొలగించి ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా కాపాడాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండలకార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పాతతహసీల్దార్ కార్యాలయం ఏరియాలో సర్వే నిర్వహించారు.వెల్వర్తి రోడ్డు నుండి పాతతహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే దారిలో ఉన్న మురుగుకాలువ పూర్తిగా చెత్తాచెదారంతో నిండిపోయిందన్నారు.కాల్వకు ఇరువైపులా చెట్లుపెరిగి దోమలు, మురుగునీటి వాసన ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు.వెంటనే గ్రామపంచాయతీ కార్యదర్శి స్పందించి మురుగు కాలువను శుభ్రం చేయించడంతో పాటు బ్లీచింగ్ ఫౌడర్‌ను చల్లాలని డిమాండ్ చేశారు.ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల ఇళ్ల మధ్యలో ఖాళీస్థలాల్లో నీరు నిలిచి దోమలు వ్యాప్తి చెందే అవకాశంఉందన్నారు.దీంతో ప్రజలు డెంగ్యూ,మలేరియా,చికున్‌గున్యా లాంటి జబ్బుల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణకార్యదర్శి గర్దాసునర్సింహ,నాయకులు కొండూరుసత్తయ్య, వేములలక్ష్మయ్య, నరేందర్, కవిత, యాకమ్మ,సురేష్,ఫర్వీన్ తదితరులు పాల్గొన్నారు.



**మునిపంపుల ప్రభుత్వాస్పత్రిలో 24 గంటల వైద్యసౌకర్యం అందించాలి**

**రామన్నపేట:** రామన్నపేట మండలంలోని మునిపంపుల ప్రభుత్వాస్పత్రిలో 24 గంటలు వైద్య సేవలందించి, ప్రజలకు మెరుగైన సేవలందించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మునిపంపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గ్రామ నాయకత్వంతో కలసి పరిశీలించి, సర్వే నిర్వహించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 21 ఏండ్ల కింద పరిసర గ్రామాలకు వైద్య సేవల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వాస్పత్రికి నిత్యం వంద మంది బయటి రోగులు వస్తుంటారన్నారు.సుమారు 10 గ్రామాల ప్రజలకు వైద్య సేవలందించడానికి ఈ ఆస్పత్రి ఆధారమన్నారు. కానీ డాక్టర్,స్టాఫ్‌నర్సుమాత్రమే ఉండడం బాధాకరమన్నారు. కేవలం పగటి పూట మాత్రమే హాస్పిటల్ నడవడంతో అత్యవసర వైద్య సదుపాయాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కనీసం ప్రాథమిక వైద్యం కూడా అందక




ప్రమాదాలు జరిగినపుడు అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.సీజనల్ వ్యాధులతో ప్రతి నిత్యం రోగులు వస్తూ వైద్యం అందక ప్రయివేటు డాక్టర్లను ఆశ్రయిస్తున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రజాప్రయోజనార్థం 24 గంటల వైద్య సౌకర్యం కల్పించి, ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ శాఖ కార్యదర్శి తొలుపునూరి శ్రీనివాస్, నాయకులు తాళ్ళపల్లి జితేందర్, తొలుపునూరి చంద్రశేఖర్, ఎండి మోహినుద్దీన్, నోముల రమేష్, మేడి బాషయ్య సిరిశాల యాదగిరి, బొడ్డుపల్లి సంధ్య, తొలుపునూరి భరత్ కుమార్, జంపాల దినేష్, బత్తిని సందీప్ తదితరులు పాల్గొన్నారు.




**మూసీప్రవాహవాగుపై బిడ్జి నిర్మాణం చేపట్టాలి**

**ఆత్మకూర్ఎం :** మండలంలోని కూరెళ్ళ, రాఘవాపురం గ్రామాల మధ్య గల మూసీ ప్రవాహ వాగుపై ఐలేవల్ నూతన బిడ్జి నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కూరెళ్ళ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వాగును సందర్శించి పరిశీలించి మాట్లాడారు.రహీంఖాన్ పేట, కూరెళ్ల, రాఘవాపురం,నర్సాపురం, దుప్పెల్లి గ్రామాలకు ప్రధానరహదారిపై ఉన్న మూసివాగు పై నుండి ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు అనేక మంది తమ అవసరాల కోసం ప్రయాణించడం జరుగుతుందన్నారు. వర్షాకాలంలో వంతెన పై నీళ్ల ప్రభావం ఎక్కువగా ఉండడం వలన ప్రజలకు తమ రాకపోకలకు అంతరాయం కలుగుతుందని, నీళ్ల ప్రభావంతో సుమారు 15 రోజుల వరకు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోవడంతో ఇక్కడి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యాయన్నారు.రహీంఖన్ పేట నుంచి నర్సాపురం వరకు డబుల్‌రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం, మోత్కూరు మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, గ్రామ శాఖ కార్యదర్శి తూమ్మలగూడెంయాదయ్య నాయకులు రాములు, ఐలయ్య, రేసు యాదిరెడ్డి, పొన్నం రాజామల్లు,సత్తయ్య, అంజయ్య, శంకరయ్య, భిక్షం,పొన్నం అండాలు,ఎడ్ల నర్సి రెడ్డి,ఉప్పలయ్య బుర్ర రాకేష్, కొంపల్లి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.




**'ఉసిల్ల వాగుపై బిడ్జి నిర్మాణం చేపట్టాలి'**

**భువనగిరికలెక్టరేట్ :** భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామంలోని బస్వాపురం- భువనగిరి రోడ్డు మధ్యలో ఉన్న వాగు దాటడానికి బిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భువనగిరి మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో పార్టీ గ్రామ శాఖ అధ్వర్యంలో ఉసిల్ల వాగుపై బిడ్జి నిర్మాణం చేపట్టాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా గత ఎమ్మెల్యేకు, ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యేకు, అధికారులు ఎన్ని సార్లు వినతి పత్రాలు ఇచ్చిన సమస్య పరిష్కరించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టలేదన్నారు.వర్షాకాలంలో వర్షం పడితే వాగు పైనుంచి నీరు పోతే అవతలికి భువనగిరి పట్టణానికి పోవడానికి వీలుగాని పరిస్థితి ఉందన్నారు.దీంతో బసాపురం గ్రామ ప్రజలతోపాటు చుట్టుముట్టు ఆరు గ్రామాల ప్రయాణికులకు ఇబ్బందులు పడుతున్నారన్నారు.గ్రామ రైతులు కూడా బావుల వద్దకు వ్యవసాయపనులకు నిరంతరం వెళు ్తంటారని,వర్షం వస్తే నీరు అధికంలో రావడం వల్ల అవతలికి వెళ్లాలంటే చుట్టూ తిరిగి పదిహేను కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు.గ్రామంలో మురికినీటి కాలువల సమస్యలు పరిష్కరించాలని, లింకు రోడ్లకు సంబంధించి బస్వాపురం నుండి హనుమాపురం,బసాపురం నుండి గంగాసాంపల్లి వరకు లింకు రోడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి నరాలచంద్రయ్య, సీనియర్ నాయకులు మద్యపురం బాలనర్సింహ, మచ్చభాస్కర్, గ్రామస్తులు సత్యనారాయణ, శ్రీనివాస్, తిరుపతి, మహేష్ లుపాల్గొన్నారు.

# 11 లక్షల విలువగల నిషేధిత గుట్కా, పొగాకు ఉత్పత్తులు స్వాధీనం

- కేసు నమోదు, ఇద్దరు నిందితులు రిమాండ్
- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**నవ తెలంగాణ-సూర్యాపేట**



11 లక్షల విలువగల నిషేధిత గుట్కా, పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ వివరాలు వెల్లడించారు.రాజీవ్ నగర్ కు చెందిన మాయదేవర శివసత్తి స్థానిక కూరగాయల మార్కెట్ లో మంజు కిరాణం, బేకరీ షాప్ నిర్వహిస్తున్నాడు.ఈ నేపథ్యంలో అతడు గత కొంతకాలంగా కర్ణాటక ప్రాంతంలో నుండి గుట్కా, ఖైని, టొబాకో లను కొనుగోలుచేసి తన షాప్ లో ఉంచి కస్టమర్లకు అమ్ముతు డబ్బులు సంపాదిస్తున్నాడు. ఆదివారం తెల్లవారుజామున నమ్మదగిన సమాచారం మేరకు పట్టణ ఇన్‌స్పెక్టర్ తన సిబ్బంది తో కలిసి పట్టణంలోని శంకర్ విలాస్ సెంటర్ వద్ద వాహనాలను తనిఖీ చేయగా రెండు ఆటోలు అనుమానస్పదంగా కనిపించాయి. వాహనాలను ఆపి తనిఖీ చేయగా రెండు ఆటొలలో నిషేదించిన గుట్కా, ఖైని, టొబాకో ప్యాకెట్ లకు సంబందించిన బస్తాలు కనిపించాయి. వెంటనే పోలీసులు వాహనాలతో షాప్ వద్దకు వెళ్ళి తనిఖీ నిర్వహించారు.దీంతో షాప్ వెనకాల ఏర్పాటు చేసిన గది లో 6 లక్షల విలువగల గుట్కా, ఖైని, టొబాకో బస్తాలను,రెండు ఆటోలను గుర్తించారు. వెంటనే షాప్ ఓనర్ అయిన మాయదేవర శివసత్తి పై కేసు నమోదు చేది అరెస్ట్ చేశారు.అదేవిధంగా ఆటో డ్రైవర్ యర్రంశెట్టి నవీన్ పై కూడా కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.. దీనిలో మొత్తం 11 లక్షల విలువగల గుట్కా తో పాటు రెండు వాహనాలను సీజ్ చేశారు. కేసును చేదించిన ఇన్‌స్పెక్టర్ జి. రాజశేఖర్,ఎస్ ఐ మహేంద్రనాథ్ ని, వారి సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు,డియస్పి రవి పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి అభినందనలు



**నవ తెలంగాణ-సూర్యాపేట**

గీతా కార్మికులకు సేఫ్టీ మోకులు పంపిణీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి అభినందనలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏలుగూరి గోవిందు, మడ్డి అంజిబాబు లు అన్నారు. సోమవారం స్థానిక ఎంవిఎన్ ప్రజా భవనంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. తాళ్లు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాది మంది కాళ్లు చేతులు విరగడం నడుములు విరిగి పడిపోవడం చనిపోవడం జరుగుతున్నదని పేర్కొన్నారు. కల్లుగీత కార్మిక సంఘం చేసిన పలు సూచనలతో రూపుదిద్దుకొన్న సేఫ్టీ మోకులు (కాటమయ్య రక్షణకిట్టు) ఆదివారం లస్కర్ గూడ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించి వాటిని పంపిణీ చేసినందుకు గాను జిల్లా కమిటీ తరపున వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో అబ్బగాని బిక్షం, ఉయ్యాల నగేష్, గుణగంటి కృష్ణ, బత్తుల జనార్దన్, బోడ పట్ల జయమ్మ జెరి పోతుల కృష్ణ ,తండ రమేష్, నోముల వెంకన్న ,బట్టుపల్లి నాగ మల్లయ్య, అబ్బగాని కాశయ్య, బోడ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీడీఓ మహ్మద్ ఆఫీజ్ ఖాన్

**నవతెలంగాణ -పెద్దవూర**




ప్రజావాణి అనేది గొప్ప కార్యక్రమమని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపీడీఓ మహమ్మద్ ఆఫీజ్ ఖాన్ అన్నారు. సోమవారం మండల కేంద్రం లోని ప్రజా పరిషత్ కార్యాలయం లో నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణిలో స్వీకరించిన ఆయా ఫిర్యాదులకు, అర్జీలకు సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కార మార్గం చూపుతారని తెలిపారు. ప్రజావాణికి మొత్తం 42 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను క్షణ్ణంగా పరిశీలించితర్వాతే సమస్యలు పరిష్కరిస్థామని తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ సరోజ పావని,ఎంపీఓ విజయ కుమార్,ఏఓ సందీప్,ఎంఎస్ఓ సాలయ్య, ట్రాన్స్ కో ఏ ఈ, దాసు,ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ దీక్షిత్,సాగర్ మున్సిపల్ అధికారీ అర్చన, ఐసీడీఎస్-సూపర్ వైజర్లు వెంకాయమ్మ, గౌసియా బేగం,ఏపీ ఓ లలిత,వ్యవసాయవిస్తరణ అధికారీ తనూజ, కార్యదర్శులు ,తదితరులు పాల్గొన్నారు.

# బాలునాయక్‌తోనే దేవరకొండ అభివృద్ధి

- మంత్రి పదవి ఇవ్వాలి : రుద్రమదేవి

**నవతెలంగాణ -చింతపల్లి**




దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ద్వారానే దేవరకొండ నియోజకవర్గం లోని అన్ని మండలాలు అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ జిల్లా నాయకులు ఉత్తమ అవార్డు గ్రహీత మాజీ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని కుర్మేడు ఎక్స్ రోడ్లో, విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వెనకబడ్డ ప్రాంతమైన దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నేనావత్ బాలు నాయక్ అని అన్నారు.దేవరకొండ నియోజకవర్గం లో నక్కలగండి ప్రాజెక్టును కుర్చీ వేసుకొని ప్రాజెక్టు పూర్తి చేస్తారని గొప్పలు చెప్పిన కేసీఆర్ ఇప్పటివరకు దాని ఊసే లేదని, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పూర్తి కాలేదని రైతు ప్రభుత్వం అని చెప్పిన అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో తమ కుటుంబమే అభివృద్ధి చెందిందని, ఓడిపోయిన భ్రమలో నాయకులు ఇంకా పరిపాలనలోనే ఉన్నామని భ్రమ పడుతున్నారని వారన్నారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. బాలు నాయక్ గిరిజన మంత్రి ఇచ్చినట్లయితే దేవరకొండ నియోజకవర్గం ఇంకా అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని, అభివృద్ధి చెందాలంటే బాల్నాయక్ తోటే సాధ్యమనివారన్నారు. ఈ ఐటెం తప్పనిసరిగా పెట్టండి మన పెట్టలేదు దయచేసి పెట్టగలరు. బాలనానికి జన్మదిన సందర్భంగా ఈ యొక్క టైం ఫ్లేజ్. ఇప్పుడు ఉపయోగించగలరు.

# రాచకొండ ఫిలిం ఇండస్ట్రీగా మా రేనా!

- ముఖ్యమంత్రి నోట రాచకొండ అభివృద్ధి మాట
- అమలకు నోచుకోని గత ముఖ్యమంత్రి హామీ

**నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం**



రాచకొండ ప్రాంతాన్ని ఎలీం ఇండస్ట్రీకి అణువుగా మార్చబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం లస్కర్‌గూడలో నిర్వహించిన కాటమయ్య రక్షణ కవచం కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దీంతో ఈ ప్రాంత ప్రజలకు మరోసారి ప్రాణం లేచి వచ్చినట్టయింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 2014 డిసెంబర్ 15న అప్పటి రాష్ట్ర మంత్రులతో కలిసి హెలికాప్టర్ ద్వారా రాచకొండ గుట్టలను ఏరియల్ సర్వే చేశారు.రాచకొండలో ఫిలిం సిటీ,ఫ్యాక్టరీ, పారిశ్రామిక, పర్యాటక వాడలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.65వ జాతీయ రహదారిని కలుపుతూ రాచకొండ మీదగా మహబూబ్నగర్ జిల్లా ముచ్చర్ల వరకు నాలుగు లైన్లతో కూడిన మరో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తామని చెప్పారు.రాచకొండ కొండలు ఎంతో అద్భుతమైన కొండలన్నారు. బేగంపేట విమానాశ్రమం నుండి కేవలం 11 నిమిషాల్లోనే రాచకొండ కు వచ్చానన్నారు. రాజధానికి అతి సమీపంలో ఉన్న వేలాది ఎకరాల్లోని ఈ రాచకొండ గుట్టల్ని అభివృద్ధి పరిచే వరకు ఊరుకోబోనని శపథం చేశారు. 2023 వరకు అధికారంలో కొనసాగిన ఆయన రాచకొండ అభివృద్ధి మాటను మార్చారు.పదేళ్లపాటు ఈ ప్రాంత ప్రజలు రాచకొండ అభివృద్ధికై ఎదురు చూశారు. మాజీ ముఖ్యమంత్రి అధికారం కోల్పోయారే తప్ప రాచకొండ అను అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం చేశారని ఈ ప్రాంత ప్రజలు విమర్శిస్తు న్నారు.నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాచకొండ అభివృద్ధి విషయాన్ని లేవనెత్తడంతో ఈ ప్రాంత ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా రాచకొండ అభివృద్ధి అయ్యేనా అని పలువురు ప్రశ్నించుకు ఒటున్నారు.ఆదివారం అబ్దుల్లాపూర్మెట్ లస్కర్ గూడలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాకు మహార్దశ రాబోతుందని చెప్పారు.ప్రపంచంలోనే అద్భుత మైన పర్యాటక కేంద్రంగా జిల్లాను తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఫార్మా కంపెనీల కోసం సేకరించిన భూమిలో వివిధ యూనివర్సిటీలు,మెడికల్ టూరిజం, పరిశ్రమలు, ఏర్పాటు చేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి మాటలు ఈ ప్రాంత ప్రజల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలోనైనా రాచకొండ, రంగారెడ్డి జిల్లా అభివృద్ధి చెందాలని ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.



# అమరవీరుల ఆశయ సాధన కోసం ఉద్యమించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

**నవతెలంగాణ-చండూరు**

అమరవీరుల ఆశయ సాధన కోసం ఉద్యమించాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ్మా అన్నారు. సోమవారం గట్టుప్పలమండల పరిధిలోని తెరటుపల్లి లో బండ యాదయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసిపిఎం పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ, పేద ప్రజల కోసం ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. రైతు కూలి పోరాటంలో ప్రజల కోసంముందుండి పోరాటం చేశారని గుర్తు చేశారు.పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే వారని, ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు వారి వెన్నంటూ ఉండి ప్రజా పోరాటంలో ముందుండే వారన్నారు. సీపీఐ(ఎం) గ్రామ శాఖ సభ్యునిగా, రైతు కూలీ సంఘం నాయకునిగా ఆయన పని చేశారని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ,అచ్చిన శ్రీనివాస్,వల్లూరి శ్రీశైలం, మాజీ సర్పంచ్ లు మల్గే శ్రీశైలం, వీరమల్ల శ్రీశైలం, బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు పగిళ్ల బిక్షం,సిపిఎం నాయకులుజెర్రిపోతుల ధనంజయ గౌడ్, మాజీ ఎంపీటీసీ గొరిగే సత్తయ్య, పార్టీ సీనియర్ నాయకులుపబ్బు మారయ్య, అచ్చిన లెనిన్,అచ్చిన బీరప్ప,బండారి కృష్ణయ్య, కట్ట వెంకన్న,కట్ట లింగస్వామి, కట్ట కృష్ణయ్య, కట్ట యాదగిరి, బండ లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పట్టాదారు పాస్‌బుక్కులు ఇవ్వాలి



- తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ

**నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్**

భువనగిరి మండలపరిధిలో 60 ఏండ్లుగా హన్మాపురం గ్రామంలోని సర్వే నెంబరు 87లో 15 ఎకరాల 12 గుంటల భూమిని సేద్యం చేసుకుంటున్నా 14 దళిత కుటుంబాలకు వెంటనే నూతన పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హన్మాపురం గ్రామానికి చెందిన దళితకులానికి చెందిన భూమి సాగుదారులతో తహసీల్దార్ అంజిరెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60ఏండ్లుగా గ్రామంలోని దళిత ఎస్సీ కులానికి చెందిన 14 కుటుంబాలు వేలాది రూపాయలు ఖర్చు చేసి సమిష్టిగా బావి తవ్వుకుని, కరెంటు సాంక్షన్‌ను తెచ్చుకొని మోటార్‌తో నీటిని తోడి ఆ నీళ్లతో వ్యవసాయ పంటను పండించి తమ కుటుంబాలను పోషించుకుంటు న్నాయన్నారు.పలుమార్లు సేద్యం చేసుకుంటున్నా భూమికి పట్టాదారు పాస్‌బుక్కులు ఇవ్వాలని కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్‌కు వినతిపత్రాలు అందజేసినా నూతన పాసుపుస్తకాలు ఇవ్వలేదన్నారు.ఈ మధ్యకాలంలో భూమి పక్కనున్న కొంతమంది భూస్వాములు ఆ భూమిని కాజేయ దానికి ఆక్రమించడానికి ప్రయత్నం చేస్తున్నారని న్నారు.వెంటనే ప్రభుత్వం స్పందించి ఆ భూమిని సర్వే చేసి హద్దురాళ్ళు ఏర్పాటు చేయాలని, భూ అక్రమానికి ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.సేద్యం చేసుకుంటున్నా 14 దళిత కుటుంబాలకు వెంటనే పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ దయ్యాల నర్సింహ, సాగుదారులు మూడుగుల ఉపేందర్, బిచ్చాల మైసమ్మ, బిచ్చల లక్ష్మయ్య, బిచ్చాల అండలు, బండారి నరసింహ, ముదుగుల బంగారి, ముదుగుల లింగమ్మ, సింగారం నరసమ్మ, ముదుగుల లింగయ్య, ముదుగుల స్వామి, ముదుగుల పెంటమ్మ, ముదుగుల నర్సమ్మ, రాజు, మహేష్, బాలనర్సింహ, రాము, జనార్థన్, వెంకటయ్య, జీవన్, ఆంజనేయులు, సుధాకర్, బాలనర్సింహ, జహంగీర్, రామచంద్రం, పరుశరాములు, భిక్షపతి, భారత్, దానయ్య, మల్లయ్య, కొండల్, భానుకుమార్, నవీన్, పెంటయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.



# గీత కార్మికులకు సేఫ్టీ మోకుల పంపిణీ పట్ల హర్షం

**నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్**

కల్లుగీత వృత్తిలో ప్రమాద నివారణకు సేఫ్టీ మోకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పంపిణీ చేయడం హర్షణీయమని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొండ వెంకన్న, చౌగాని సీతారాములు పేర్కొన్నారు. సోమవారంల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవనంలో నిర్వహించిన ఆ సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో వారు మాట్లాడుతూ కల్లుగీత వృత్తిలో సంవత్సరానికి 500 మందికి పైగా తాడిచెట్లపై నుండి పడి చనిపోతున్నారన్నారు. గత ప్రభుత్వంలో అక్టోబర్ 21, 2022 కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా యాదగిరిగుట్టలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం చొరవతో రూపొందించిన సేఫ్టీ మొకు డెమో ఇప్పించారని తెలిపారు.సంఘం చేసిన సూచనల తో రూపుదిద్దుకున్న సేఫ్టీ మోకు లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించి పంపిణీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తఆసంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పామనగుల్ల అచ్చాలు, జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పల గోపాల్,కొప్పుల అంజయ్య, జిల్లా సహాయ కార్యదర్శిలు మక్తాల లింగస్వామి, జెర్రిపోతుల ధనుంజయ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు నేలపట్ల నరసింహ, జినుకుంట్ల స్వామి,దండంపల్లి సైదులు, నాగేష్,పంతంగి శ్రీను,మారయ్య పాల్గొన్నారు.

# బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షునిగా పెరిక ముని కుమార్

**నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్**

బీజేపీ ఎస్సీ మోచర్ల జిల్లా అధ్యక్షుడిగా పెరిక మణికుమార్ సోమవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో వేద పండితుల మంత్రోచ్చరణ ఆశీర్వాదంతో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగాజిల్లాలోని అన్ని మండల నుండి కార్యకర్తలు నాయకులు అభిమానులు పూలమాలలు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మునికుమార్ మాట్లాడుతూ బీజేపీ పార్టీని బలోపేతం చేస్తూ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ప్రత్యేక కార్యచరణ రూపొందించి ముందుకు పోతానన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీజిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, జాతీయ నాయకుల గోలీమార్ రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్,పిల్లి రామరాజు యాదవ్,నూకల వెంకట్ నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లయ్య నాయక్‌ను కలిసిన సక్రు నాయక్

**పెద్దవూర:**తెలంగాణ రాష్ట్ర గిరిజన కో- ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్‌గా , లంబాడిల ఉద్యమకారుడు డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ ను హైదరాబాద్ లోని వారి కార్యాలయం లో ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ సక్రు నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ ఆయనకు పూల బొకే ఇచ్చి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలోఐఎస్ఓ స్టేట్ ప్రెసిడెంట్ అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | జులై 16, 2024 | www.navatelangana.com

## బాలికల హాస్టల్‌కు ప్రహరీ గోడ నిర్మించాలి



**నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్**

సూర్యాపేట జిల్లా కేంద్రం లోని గవర్నమెంట్ జూని యర్ కాలేజి దగ్గర గల ఎస్సీ బాలికల హాస్టల్ కి ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని పీడీఎస‌ యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రివర్యులు నియోజవర్గ ఇన్‌చార్జ్ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి ,డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, హస్టల్ విద్యార్థులు, నందిని, కృష్ణవేణి,మానస, మమత,పూజ,శైలజ,శ్రావణి, అనూష, శిరీష, జ్యోతి, దీపిక, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థినుల ఆత్మీయ సమ్మేళనం

**నవతెలంగాణ-రామన్నపేట**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 1998-99 విద్యా సంవత్సరం ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థినుల ఆత్మీయ సమ్మేళనం మండలకేంద్రంలోని అమృతవనంలో ఉత్సాహంగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయురాలు నారాయణమ్మ, రజాకాంత, నారాయణమ్మ ఉపాధ్యాయులు రఘునాథం లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థినిలు గంటల తరబడి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సాగుతున్న జీవన విధానాన్ని ఆసక్తిగా సంభాషించుకున్నారు.వాట్సాప్ గ్రూపు ద్వారా పలకరింపులు చేసుకోవాలని, కష్టసుఖాలు పంచుకోవాలని నిర్ణయించుకున్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులు నవనీత, సంధ్యారాణి, నిర్మల, శోభా, మంజుల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మత్తులో యువత వీరంగం

- ఏదో ఒక వీధిలో గొడవలు పడుతున్న యువకులు
- కొన్నిచోట్ల హత్యలు, ఇంకొన్ని చోట్ల దాడులు
- కఠిన చట్టాలు రావాల్సిందే..నా....!
- భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు



**నవతెలంగాణ-సూర్యాపేట**

సినిమాలతో పాటు షోషల్ మీడియా ప్రభావంతో నేటి యువత విలనిజమే హీరోయిజంగా ఫీలవుతున్నారు. దీంతో బయట కూడా సినిమాల్లో లాగా అనుకరిస్తూ పెడదోవ పడుతున్నారు. చిన్న చిన్న గ్యాంగ్లు ఏర్పాటు చేసుకుని గొడవలు, సెటిల్మెంట్లు చేసే స్థాయికి చేరుకుంటున్నారు. బర్త్ డేలకు కూడా డీజేలు పెట్టి బాణాసంచా కాలుస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారు. ప్రధానంగా యువత డ్రగ్స్ కు అలవాటు పడుతూ తమ నిండు జీవితాలను పాడు చేసుకుంటున్నారు.జిల్లా కేంద్రంలో ఏదో ఒక వీధిలో గ్యాంగ్వార్లు జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో జీవితాలను పాడు చేసుకుంటున్నారు.కాగా కొందరు తమ ప్రాణాలను సైతం కోల్పోతున్నారు.దీంతో తల్లిదండ్రులకు కడుపుకోత మిగుల్చుతున్నారు. చెడు వ్యసనాలకు బానిసలుగా మారి దారి తప్పుతున్న యువతను గాడిలో పెట్టేదెవరు..? అని వారి చేష్టలను చూసిన వారు ప్రశ్నిస్తున్నారు.

**మత్తుకు బానిసలుగా మారుతున్నారిలా..**

గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉండటంతో పిల్లల మానసిక పరిస్థితిని ఎప్పటికప్పుడు ఇంట్లో ఎవరో ఒకరు గుర్తించే అవకాశం ఉండేది. దీంతో ఆ పిల్లాడికి పలు ఉదాహరణలతో మంచి విషయాలపై అవగాహన పెంచేవారు. ఈవిధంగా కుటుంబం నుంచే క్రమశిక్షణ నేర్చుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేవారు. కానీ మారిన పరిస్థితుల కారణంగా చిన్న కుటుంబాలు పెరగడం, భార్యాభర్తలు ఇద్దరూ కుటుంబ పోషణ కోసం ఉద్యోగాలు చేస్తుండడంతో పిల్లలను గమనించేవారు లేకుండా పోతున్నారు. దీంతో పిల్లలు ఏం చేస్తున్నారు..? అతడి మానసిక స్థితి ఏవిధంగా ఉంది..? అని పరిశీలించేవారు లేకపోవడంతో ముందుగా స్నేహితులతో సరదాగా సిగరెట్, గుట్కా వంటి వాటికి అలవాటు పడుతూ క్రమంగా గంజాయి తీసుకునే స్థాయికి చేరుకుంటున్నారు.జిల్లా కేంద్రంలో గంజాయికి బానిసైన యువకులు సుమారు 2 వేలకు పైగానే ఉంటారని సమాచారం. తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తమ పిల్లల మానసికస్థితిని అర్థం చేసుకుని వారికి సరైన దిశానిర్దేశం చేయడం వలన యువత మత్తు కు బానిసలు కాకుండా.. పెడదోవ పటకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు కోరుతున్నారు.

**జిల్లా కేంద్రంలో గ్యాంగ్ వార్‌లు**

ఇటీవలే జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్న సంఘటనలు భయభ్రాంతులకు గురిచేశాయి.ప్రధానంగా యువత గంజాయి మత్తులో ఏం చేస్తున్నారో వారికే తెలియని దుస్థితి లో హత్యలు, గొడవలు, కొట్లాటలకు పాల్పడుతున్నారు.ఇంకొందరు మాత్రం గంజాయి మత్తులో ఇండ్లలో తల్లిదండ్రులను వేధిస్తూ వారిని మానసిక క్షోభ కు గురి చేస్తున్నారు.తమ పిల్లలు చదువులో రాణిస్తూ ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుకుంటున్న తల్లిదండ్రుల కలలను చేడు వ్యసనాలతో నిర్వీర్యం చేస్తున్నారు. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలో కొన్ని సంఘటనలు గంజాయి మత్తులో చోటుచేసుకోగా....ఇంకొన్ని మద్యం మత్తులో గొడవలు, కొట్లాటలు అడపదడపా జరుగుతున్నాయి.

**భయభ్రాంతులకు గురి చేస్తున్న సంఘటనలు**

జిల్లా కేంద్రంలో గత కొంతకాలంగా చోటు చేసుకుంటున్న సంఘటనలు ప్రజల్లో భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి.వీటిలో కొన్ని పరిశీలిస్తే......గత కొన్ని రోజుల క్రితం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పట్టపగలే కొందరు యువకులు జనాలు చూస్తుండగానే ఒక వ్యక్తిపై విచక్షణారహితంగా కత్తి, రాళ్ళ తో దాడి చేసిన సంఘటన తెలిసిందే.ఆ సమయంలో తాళ్లగడ్డ ప్రాంతానికి చెందిన చీకూరి సంతోష్ అనే యువకుడిపై అందరూ చూస్తుండగానే నలుగురు వ్యక్తులు కత్తులతో దాడి చేశారు.పట్టపగలే.. ఇలా కత్తి, రాళ్ళ తో దుండుగులు దాదాపుగా అరగంటకు పైగా వీరంగం సృష్టించడంతో ఆరోజు జిల్లా ఉలిక్కి పడింది.ఆరోజు కొందరూ ఈ సంఘటన ను వీడియో లు తీసి షోషల్ మీడియా లో పెట్టగా ఇంకొందరు మాత్రం వీరిని అడ్డుకొని హత్య ని నివారించగలిగారు.ఆరోజు తీవ్రగాయాలతో బాధితుడు వారి నుంచి తప్పించుకుని స్థానిక పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఫిర్యాదు చేసిన విషయం తెల్సిందే. పట్టపగలు అత్యంత రద్దీగా ఉండే తెలంగాణ తల్లి విగ్రవం వద్ద జరిగిన ఘటన జిల్లా ప్రజలను కలకలం రేపింది.

**రాత్రిపూట గంజాయి మత్తులో వాచ్ మెన్ పై దాడి....**

భగత్ సింగ్ నగర్ కు చెందిన ఆమేర్ నిజామి మే13 రాత్రి 11గంటలకు భోజనం చేసి తిరిగి వాచ్ మెన్ డ్యూటికి వెళ్తున్న క్రమంలో రాత్రివేళలో అంబేద్కర్ నగర్, రామాలయం వద్ద గంజాయి తాగిన బ్యాచ్ ఆయనపై వీరంగం సృష్టించారు.ఆరోజు డ్యూటికి వెళ్తున్న ఆమేర్ ను ఆపి నోటికొచ్చినట్టు తిడ్తూ దుర్భాషలాడుతూ గంజాయి మత్తులో దేనితో కొడ్తున్నామో, ఎక్కడ కొడ్తున్నామో తెలియకుండా చిత్తకాబాదారు.అతని తల్లిదండ్రులు హస్పిటల్లో చేర్పగా వెన్ను పూసలు పగిలాయని వైద్యులు చెప్పడంతో మెరుగైన వైద్యం కోసం ఆరోజు అమేర్ ను హైద్రాబాద్ కు తీసుకెళ్లడం జరిగింది.ఈ సంఘటన ఆనాడు సంచలనం సృష్టించిన విషయం తెల్సిందే.గంజాయి తాగి అదుపు తప్పి, వ్యసనాలకు బానిసలైన యువకులు మైకంలో ఇలా ఇష్టం వచ్చినట్టు కొట్టి పడేయడం ఆనాడు పలువురిని కలిచి వేసింది.కాగా గతంలో ఈ యువకులే వారి పోలీస్ ఉద్యోగి ని కొట్టడం,ఇదిగాక ఈనాడు ఆఫీస్ ఎదురుగా మద్యంమత్తులో వీరు సృష్టించిన వీరంగం షోషల్ మీడియా లో వైరల్ అయినా వీడియే దాదాపు పట్టణ ప్రజలందరు చూసి భయాందోళనకు గురయ్యారు. నెలలు గడవక ముందే వాచ్ మెన్ ను తీవ్రంగా కొట్టి మంచంపాలు చేశారని ఆ ప్రాంత వాసులు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెల్సిందే.

**బీరు సీసాలతో గొంతులో పొడిచి హత్య....**

తాళ్ళగడ్డ కు చెందిన దిలీప్ ఆ ప్రాంతానికి చెందిన యువతితో ప్రేమ లో పడ్డాడు.దీంతో మాట్లాడుకుందాం రమ్మని సద్దల చెరువు వద్దకు దిలీప్ ను పిలిచి యువతి సోదరుడు అతని స్నేహితులు మద్యం సేవించిన మత్తులో విచక్షణారహితంగా బీరు సీసాలతో పదే పదే గొంతులో పొడిచారు. దీంతో దిలీప్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు.ఉదయం కట్టపై మార్నింగ్ వాకింగ్ చేస్తున్న వారు పోలీసులకు సమాచారం అందించడంతో వెలుగు చూసిన ఈ సంఘటన ఆరోజు సంచలనం సృష్టించిన విషయం తెల్సిందే.

**మత్తులో యువకుడిని చితకబాదిన యువకులు**

నిర్మల హాస్పిటల్ రోడ్డు లోని అంజలి పాఠశాల వద్ద గత వారం రోజుల క్రితం రాత్రి పూట నలుగురైదుగురు యువకులు పాత కక్షల నేపథ్యంలో మద్యం మత్తులో ఒక యువకుడిని చేతులు, కాళ్లతో తన్నడం తో పాటు ఇటుక తో కొడుతూ చితకబాదిన సంఘటన షోషల్ మీడియా లో వైరల్ గా మారి భయాందోళనతో పాటు సంచలనం సృష్టించిన విషయం తెల్సిందే.వారిస్తున్నా స్థానికులను దగ్గరికి రాకుండా యువకులు వారిని బెదిరించారు.ఈ సంఘటన లో యువకులు గంజాయి తీసుకోలేదని పాత కక్షల నేపథ్యంలో జరిగిందని పోలీసులు తెలిపారు.

**కఠినమైన చట్టాలు రావాల్సిందే నా....**

రోజురోజుకు పెరుగుతున్న గంజాయి గ్యాంగ్వార్లను కట్టడి చేసేందుకు ప్రభుత్వం కఠిన చట్టాలు తీసుకుని రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. గొడవలకు దిగిన వారిని పోలీస్ స్టేషన్కు తీసుకు రాగానే పలువురు రాజకీయ నాయకులు జోక్యం చేసుకుని విడిపిస్తుండటంతో సదరు యువకులు మరింత పెట్రేగిపోతున్నారని పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. దీంతో ముందుకుపోతే నుయ్యి.. వెనుకకు పోతే గొయ్యి అన్న చందంగా పోలీసుల పరిస్థితి మారిందని పోలీస్ సిబ్బందే చెబుతుండటం విశేషం.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## రావూరి నర్సింహారావు ఆశయ సాధనకు కృషి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి

**నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్**

రావూరి నర్సింహారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో నిర్వహించిన రావూరి నర్సింహారావు సంతాప సభకు సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డితో కలిసి హాజరై మాట్లాడారు.ఈ ప్రాంతంలో దొరలు, పెత్తందారులు, జమీందార్లకు వ్యతిరేకంగా పోరాటాలకు రూపకల్పన చేసి ప్రజా ఉద్యమాలు నడిపిన ఘనత రావూరిది అని అన్నారు. రైతులు, రైతు కూలీల పక్షాన పోరాటాలు చేసి, ఈ ప్రాంతంలో పార్టీ విస్తరణకు కృషిచేశారన్నారు. ఈ గ్రామంలో ప్రతి ఏడాది సంక్రాంతి సందర్భంగా నిర్వహించే క్రీడలు ప్రారంభించింది రావూరి నర్సింహారావే అని అన్నారు. ఈ ప్రాంతంలో ఎంతోమంది మార్కిస్టు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కావడంలో ఆయన కృషి మరవలేనిదన్నారు. రెండుసార్లు లింగగిరి గ్రామ పార్టీ కార్యదర్శిగా పనిచేసిన ఆయన చివరి వరకు కమ్యూనిష్టు పార్టీతోనే ఉన్నారని తెలిపారు.రావూరి స్ఫూర్తితో భవిష్యత్‌లో ప్రజా పోరాటాలు నిర్వహించి, పార్టీ విస్తరణకు కృషిచేయటమే మనం వారికి అర్పించే ఘన నివాళి అని అన్నారు. జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి మాట్లాడుతూ లింగగిరి గ్రామంలో పార్టీ విస్తరణకు పునాదులు వేసింది రావూరి అన్నారు.ఆయన స్ఫూర్తితో బడుగు, బలహీన వర్గాలు, రైతులు, రైతు కూలీల సంక్షేమం కోసం ప్రజా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.గ్రామశాఖ కార్యదర్శి వెల్లంశెట్టి వీరస్వామి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, హుజూర్‌నగర్, మేళ్లచెర్వు మండల కార్యదర్శులు పోసనబోయిన హుస్సేన్, వట్టెపు సైదులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మంత్రి ప్రగడ రాంబాబు, నవతెలంగాణ ఉమ్మడి జిల్లా మేనేజర్ పుప్పాల మట్టయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, బండి గోపి, నూకల లక్ష్మీనర్సమ్మ, బుచ్చిబాబు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



**పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి పార్లమెంట్లో చట్టం వేయాలి**

స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి పార్లమెంటులో చట్టం వేసి రైతులకు పూర్తి భరోసా ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని లింగగిరి రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకొని అనంతరం మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వం నుండి రైతాంగానికి ఏటి కాయేడు మద్దతు ధర విషయంలో నష్టం జరుగుతూనే ఉందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో వచ్చిన పదేండ్లలో రైతాంగం ఎదుర్కొన్న సమస్యలు వర్ణనాతీతమన్నారు.తిరిగి మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ రానున్న పార్లమెంట్ సమావేశాల్లో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర విషయంలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రెండు సంవత్సరాలుగా వర్షాభావం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రస్తుత వ్యవసాయ సీజన్ మొదలైందని వెంటనే రైతు భరోసా విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. రైతు రుణమాఫీ, వ్యవసాయ ప్రణాళిక చేపట్టాన్నారు. విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని, బోర్లు, బావుల కింద వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్లు మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. వీరి వెంట తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లు నాగార్జునరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, ప్రజా సంఘాల నాయకులు, ఎం.రాంబాబు, వట్టెపు సైదులు, శీలం శ్రీను, పోసనబోయిన హుస్సేన్, ఎల్లశెట్టి వీరస్వామి, కడియాల వెంకన్న, రావూరి కనకేశ్వరరావు, రహీం, కందుల నారెడ్డి అబ్దుల్ నబీ, అంజి పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలి

**నవతెలంగాణ-చిలుకూరు**

గ్రామీణ ప్రాంతాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ కన్వీనర్ జె.నర్సింహారావు అన్నారు. సోమవారం మండలంలోని బేతవోలు గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ చిలుకూరు మండల వ్యాప్తంగా మలేరియా డెంగ్యూ జ్వరాలు వ్యాప్తి చెందకుండా అంటువ్యాధులు రాకుండా మండలంలోని 17 గ్రామాలలో ప్రతిరోజు వైద్య శిబిరాలు నిర్వహించాలని విష జ్వరాలు వ్యాప్తి చెందుతే ప్రైవేట్ హాస్పటల్ కు వెళ్లడానికి వైద్య ఖర్చుల నిమిత్తం వేలకు వేల రూపాయలు చెల్లించాల్సి వస్తున్నందున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా మందులు ఇంజక్షన్లు నిత్యం అందుబాటులో ఉంచాలన్నారు. నిరుపేదలైన ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల ప్రజలు ఫీజులు చెల్లించే పరిస్థితిలో లేనందున ప్రభుత్వం వైద్య శిబిరాల ద్వారా ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు మండల కార్యదర్శి నాగాటి రాములు, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షులు నరసాని వెంకటేశ్వర్లు, వై.లింగయ్య, బత్తిన వెంకటయ్య, పిల్లి వీరమల్లు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలి



- డీఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం

**నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్**

సీజనల్ వ్యాధుల ముప్పు పొంచి ఉన్నందున ప్రజలు అప్రమతంగా ఉండాలని డీఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ మండల పరిధిలోని లక్కవరం గ్రామంలో స్పెషల్ డ్రైడే అమలు తీరును పరిశీలించి డెంగ్యూ జ్వర బాధితుల ఇంటింటికి తిరిగి పరామర్శించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ మురుగునీటి పారు దల గూర్చి గ్రామ కార్యదర్శికి తగు సూచనలు ఇవ్వ డం జరిగింది. అదేవిధంగా గ్రామంలో పరిస్థితిలో అదుపులోకి వచ్చేంత వరకు హెల్త్ క్యాంపును కొనసాగించాలని మరి యు జ్వర పీడితుల నుండి రక్త నమ ూనాలను సేకరించాలని వైద్య సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా జాగ్రత్త వహించాలని, కూలర్లు, టైర్లు పగిలిన కుండలు, జాడీలు, నీటి తొట్లలో ఓవర్‌హెడ్ ట్యాంకుల్లో దోమలు వృద్ధి చెందుతాయని ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి దోమ వ్యాప్తిని అరికట్టవచ్చునని అన్నారు. పూర్తిగా కప్పే విధంగా వాడటం శరీరాన్ని పూర్తిగా కప్పే విధంగా దుస్తులు ధరించడం , ఓడోమస్, జెట్ కాయల్స్ వాడడం వలన దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో అంజయ్య ఎపిడి మాలజిస్ట్ సతీష్, డాక్టర్ పుష్పలత, ఇన్‌చార్జి ఎంపీడీఓ గిరిబాబు, సూపర్వైజర్లు, సీహెచ్ పద్మ, ఎన్.అంజయ్య, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి, శ్రీనివాస్, వరలక్ష్మీ, సావిత్రి, వెంకన్న, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి

**నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్**

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని, కార్మికుల ప్రాణాలను హరిస్తున్న మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ నలగొండ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం నల్లగొండ మండల కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించి అనంతరం ప్రజావాణి లో ప్రత్యేక అధికారులు ఎమ్మార్వో, ఏవోలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఆరు నెలల నుంచి 11 నెలల వరకు వేతనాలు రావాలన్నారు. అనేకమార్లు అధికారులను వేడుకున్న వేతనాలు సకాలంలో అందటం లేదని వెంటనే వేతనాలు విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలని అన్నారు. కార్మికుల ప్రాణాలను హరిస్తున్న జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు ఇరిగి ఎల్లేష్, యూనియన్ మండల సహాయ కార్యదర్శి వడ్డేగానీ యాదయ్య, నాయకులు దున్న అనిల్ కుమార్, పెరిక రాంబాబు, మేకల నరసింహ,ఉప్పునూతల శ్రీశైలం, పగిళ్ల ముత్తయ్య, గోరిబీ, జయమ్మ అలివేలు, నరేష్, వెంకటయ్య, మల్లేష్, సురేష్, పరమేష్, మధు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గిరిప్రదక్షిణ

- పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య
- భారీ సంఖ్యలో భక్తులు హాజరు



**నవతెలంగాణ-యాదగిరిగుట్ట**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా సోమవారం యాదగిరిగుట్ట చుట్టూ గిరిప్రదక్షిణ వైభవంగా జరిగింది. ఉదయం 6 గంటలకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గిరిప్రదక్షిణను ప్రారంభించారు.భారీ సంఖ్యలో భక్తులు హాజరై జయ జయ ధ్వానాల మధ్య గిరిప్రదక్షిణ కొనసాగింది.అనంతరం ఎమ్మెల్యే లక్ష్మీనర్సింహాస్వామిని దర్శించుకున్నారు. వందల ఏండ్ల గుట్ట చుట్టూ గిరిప్రదక్షిణ చేయడం ఆనవాయితీగా ఉందని ఆయన పేర్కొన్నారు.భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించడం లక్ష్యంగా ఆలయ అధికారులు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం జరిగిన వనమహోత్సవంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో భాస్కర్‌రావు,కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ చైర్మెన్ ఎరుకల సుధా హేమేందర్‌గౌడ్,గుండ్లపల్లి భరత్,ముఖ్యర్ల మల్లేశం, బందారపు భిక్షపతి,బొజ్జ సాంబేష్, గుడ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**యాదాద్రీశున్నిదర్శించుకున్న దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామిని దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ రామయ్యార్ సోమవారం దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు ఆమెకు స్వాగతం పలికి ఆశీర్వచనం చేయగా దేవస్థానం అధికారులు ప్రసాదాలు అందజేశారు.ఆమె వెంట వైటీడీఏ వైస్‌చైర్మెన్ కిషన్ రావు ఉన్నారు.

## జర్నలిస్ట్ వెంకట్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన గుత్తా అమిత్ రెడ్డి



నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఇటీవల అకాల మరణం చెందిన జర్నలిస్ట్ కప్పల వెంకట్ కుటుంబానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గుత్తా అమిత్ రెడ్డి సోమవారం రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ కప్పల వెంకట్ గతం లో తనకు వ్యక్తిగత సహాయకుడు గా పనిచేసాడని ,వెంకట్ కు చిన్న పిల్లలు ఉండటం వలన వారి చదువుల కోసం ఆర్థిక సహాయం చేశానని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నని గుత్తా అమిత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దుబ్బాక అమరేందర్ రెడ్డి ,వనమా వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు తిరుగుడు సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

వర్షాల ప్రభావం వల్ల రాబోయే రోజుల్లో ప్రజలు సీజనల్ వ్యాధులకు గురైఎ ప్రమాదం ఉంది కాబట్టి ప్రభుత్వం కల్పించుకొని ప్రజలను ప్రభుత్వం అప్రమత్తం చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కొత్తపెల్లి రేణుక ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం సూర్యాపేటలోని విక్రమ్ భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం వచ్చినందువల్ల వర్షాల ప్రభావంతో అన్ని పరిసరాలు నీటి తోటి చెత్తాచెదారం తోటి నిండి ఉంటాయి అని అన్నారు.దీనివల్ల ప్రజలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ ,విష జ్వరాలు ప్రబలి ప్రజలు రోగాల బారిన పడే అవకాశముంన్నారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పీఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ,ఉపాధ్యక్షులు సూరం రేణుక,పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్,గులాం,రామోజీ, ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి వాజిద్, పివైఎల్ జిల్లా నాయకులు వేర్పుల పరుషరాం పాల్గొన్నారు.

## శ్రీ సంతోషి మాత దేవాలయంలో వారాహి నవరాత్రోత్సవాలు

నవతెలంగాణ-సూర్యాపేట

ఆషాడ మాసం ప్రారంభం మొదలుకొని సోమవారంతో జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయం లో నవరాత్రి ఉత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ అర్చకులు భట్టరం వంశీ కృష్ణ శర్మ వారాహి నవరాత్రులు ముగింపు సందర్భంగా శ్రీ వారాహి మాత ఉత్సవ విగ్రహమునకు పంచామృత అభిషేకం నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

**ఈనెల 17న తొలి ఏకాదశి పూజలు...**

ఈనెల 17 తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ సంతోషిమాత దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీ సత్య సాంబశివ స్వామి వారికి ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 108 కలశములతో పంచామృత అభిషేకం నిర్వహించనున్నట్లు దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త, బ్రాహ్మండ్ల పల్లి మురళీధర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు సోమ శ్రీశైలం, బెలిదే అశోక్, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, దేవరశెట్టి సోమయ్య , యమా వెంకటేశ్వర్లు బ్రాహ్మండ్లపల్లి దేవిదత్తు నూక రవిశంకర్ బ్రాహ్మండ్లపల్లి శివప్రసాద్, ప్రొద్దుటూరు నాగప్రసాద్, పులిగిల్ల శ్రీనివాస్, వెంకన్న ,ఉప్పల రమేష్, భవాని ,శివ పార్వతి ,మంగ, రజిని ,విజయలక్ష్మి ,సూర్య కళ ,పద్మ ,కవిత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాస్పత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

అకాల వర్షాలతో రానున్న సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండేందుకు గాను ప్రభుత్వ ఆసుపత్రిలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ అర్బన్ డెవలప్మెంట్ ఫోరమ్ జిల్లా కన్వీనర్ జె.నర్సింహా రావు సోమవారం ఒక ప్రకటన లో కోరారు. గ్రామాల్లో పారిశుధ్యం వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. డెంగ్యూ, మలేరియా జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని కేసులు రోజురోజుకూ పెరిగే అవకాశాలు ఉన్న కారణంగా అంటువ్యాధులు రాకుండా వైద్యాధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా కేంద్రాస్పత్రితో పాటు హుజూర్‌గర్, కోదాడ, తుంగతుర్తి ,తిరుమలగిరి, నేరేడుచర్ల ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలందడం లేదని పేర్కొన్నారు. ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వ వైద్య అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

నవతెలంగాణ-పెన్‌పహాడ్


అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని బీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రణపంగ శ్రవణ్ అన్నారు. సెక్రటేరీ ముట్టడికి వెళ్తున్న తమను, విద్యార్థి సంఘాల నాయకులను సోమవారం అరెస్టు చేశారు.ఈ కార్యక్రమంలో నాగేంద్రబాబు, నవీన్, తదితరులు ఉన్నారు.

## ఆరోగ్యం పై దృష్టి పెట్టాలి

- ఎమ్మెల్యే బీఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే బీఎల్ఆర్ అన్నారు. అందరికీ ఆరోగ్యం అనే నినాదంతో వెల్నెస్ బై హార్ట్ ఫుల్ నెస్‌లి వారి సహకారంతో, హార్ట్ ఫుల్ నెస్‌లి (శ్రీరామ చంద్ర మిషన్) సంస్థ మిర్యాలగూడ వారు రెండు రోజులపాటు నిర్వహించే ఉచిత ఆరోగ్య శిబిరాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ప్రపంచ ఆధ్యాత్మిక



కేంద్రమైన కన్హా ఆశ్రమం వేదికగా నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాల్లో ముఖ్యంగా యోగ, ధ్యానం పర్యావరణ సంరక్షణ, ఆరోగ్య శిబిరాలు, పిల్లలకు ఏకాగ్రత , అంత దృష్టి పెంపొందించే బ్రైటర్ మైండ్స్, గీతోపదేశం, ఒత్తిడిని దూరం చేసే క్లాస్ రూమ్ శిక్షణ ఇవ్వడం అభినందనీయన్నారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు.

## మతోన్మాదాన్ని వ్యతిరేకించి విద్యారంగాన్ని పరిరక్షించండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నకిరేకల్

మతోన్మాదాని వ్యతిరేకించి విద్యారంగాన్ని పరిరక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతుల మూడవరోజు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ అధ్యక్షతన మతం- మతోన్మాదం అంశంపై మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యారంగంలోకి మతోన్మాద భావాలను జపిస్తూ దేశ విద్యాలయాలలో అభ్యుదయ భావాలపై దాడులు పెంచుతుందన్నారు. శాస్త్రీయ విద్య విధానాన్ని వక్రీకరిస్తూ విద్యార్థులకు పుక్కటి పురాణాలు వల్లించి వారి మెదడును మొద్దు బారే విధంగా అవలంబిస్తుందన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ మాట్లాడుతూ విద్యారంగంలో ఎదురవుతున్న సమస్యలు, సవాలపై చర్చించుకు నేందుకు ఈ తరగతులు నిర్వహించామన్నారు. రాష్ట్రంలో ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థలను ప్రోత్సహిస్తూ పేద, మధ్యతరగతి




విద్యార్థులకు విద్య అందరికి అందని ద్రాక్ష లాగా మారిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి మతోన్మాద భావాలను పాఠ్యాంశాలలో పొందుపరచడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి తరుణంలో శాస్త్రీయ విద్యా విధానం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కావ్య, లక్ష్మణ్, సైదా, రమేష్, వెంకటేష్, జగన్, జగదీష్, వీరన్న, సంపత్, నవదీప్, చందు, నవీన్, యశశ్రీ భాను పాల్గొన్నారు.

## దళితులకు ఇచ్చిన ఇండ్ల స్థలాల హద్దులను తక్షణమే గుర్తించాలి

నవతెలంగాణ -పెద్దవూర

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం పోతునూరు గ్రామానికి చెందిన నిరుపేద దళితులకు సంబందించిన బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన ఇండ్ల స్థల పట్టాల హద్దులను తక్షణమే గుర్తించి ఇండ్ల నిర్మాణానికి సహకరించాలని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కోరారు. బాధితులతో కలిసి సోమవారం ఎమ్మార్వో సరోజ పావనికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో రెండున్నర సంవత్సరాలు ఎమ్మెల్యే గా ఉండి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలకు పైగా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశామని పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందించామని అన్నారు.ప్రస్తుత ప్రభుత్వంలో అధికారులు స్థానిక కాంగ్రెస్ నాయకులు చెప్తేనే పనులవుతాయని స్వయంగా అధికారులే చెప్పడం దుర్మార్గమైన చర్యని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు ఇచ్చిన స్థలాలను లాక్కొని వాళ్ల నోటి కాడి ముద్దను లాగొద్దని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఏ ప్రభుత్వం అయినా దళితులు, గిరిజనులకు ఇచ్చిన స్థలాలను వారికే కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు జాటావత్ రవి నాయక్, మాజీ సర్పంచ్ మెండే సైదులు, రామావత్ రవి నాయక్ , మాజీ సర్పంచ్లు శ్రీను, క్రిష్ణయ్య,ఎస్టి సెల్ అధ్యక్షులు రవి నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు చెన్ను వెంకట్ రెడ్డి, పాల్తీ శంకర్ నాయక్, నక్క ముత్యాలు, హరి నాయక్,శ్రీనివాస్ చారి,నాయకులు శశిధర్ రెడ్డి,చంద్రయ్య, వెంకటయ్య దశ్రు నాయక్,బాష నాయక్, సీతారాం నాయక్, రాజు నాయక్ పాల్గొన్నారు.

## నేడు ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

నవతెలంగాణ-చివ్వెంల

జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆదేశాల మేరకు మండల సామాజిక తనిఖీ ప్రజావేదిక నేడు ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్ తెలిపారు. ఉపాధి హామీ పనులపై జరిగే ప్రజా వేదికలో అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లు సకాలంలో హాజరు కావాలని ఆదేశించారు.

## 'వార్డెన్లను బదిలీ చేయాల్సిందే'

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలలో గత పది నుండి 12 సంవత్సరాల వరకు ఒకే చోట పనిచేస్తున్న వార్డెన్లను బదిలీ చేయాలని ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ డిమాండ్ చేశారు. వార్డెన్లు ఒకే చోట పనిచేస్తూ విద్యార్థుల భవిష్యత్తును గాలికివదిలేశారని ఆరోపించారు. సోమవారం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డెన్లు ఒకే చోట అనేక సంవత్సరాలుగా పనిచేస్తూ విధులను సక్రమంగా నిర్వర్తించడం లేదని ఆరోపించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, వసతులు కల్పించకుండా అక్రమ పద్ధతిలో అవినీతికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. కావున ప్రభుత్వ నియమ



నిబంధనల ప్రకారం లాంగ్ స్టాండ్ అయిన ప్రతి ఒక్కరిని విధిగా బదిలీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, విద్యార్థి సంఘం ఓయూ రాష్ట్ర కార్యదర్శి బాకీ తరుణ్, సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్, అలంపల్లి కొండన్న, రఘు, పాల్గొన్నారు.

## బాటను మూసేయడంపై ధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలం జేత్యాతండా గ్రామంలో బీసీ కాలనీకి నడుస్తున్న బాటను కొందరు మూసి వేయడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆ తండాకు చెందిన వారు సోమవారం మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయూ రాష్ట్ర నాయకుడు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ బాటను కొందరు మూసివేయడంతో బిసీ కాలనీలో ఉంటున్న 45 కుటుంబాలు దారి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్యక్రమంలో పోతుగంటి కాశీ, వస్కుల సైదమ్మ, నాయకులు చిర్ర మల్లేష్, శ్రీను, నాగయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఈడీ పూర్వ విద్యార్థులకు వన్ టైం ఛాన్స్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని బీఈడీ పూర్వ విద్యార్థులకు వన్ టైం ఛాన్స్ ద్వారా అవకాశం కల్పిస్తున్నట్లు కంట్రోలర్ డా ఉపేందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.. బీ ఈ డీ 2011 మరియు 12 విద్యా సంవత్సరం నుండి సంవత్సరం వారిగా అభ్యసించిన విద్యార్థులకు, 2014-15 విద్యా సంవత్సరం నుండి 2020 వరకు సెమిస్టర్ విధానములో బిఈడి అభ్యసించిన విద్యార్థులకు వివిధ కారణాల రీత్యా ఉత్తీర్ణత సాధించని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు తమ దరఖాస్తులను వారు అభ్యసించిన కళాశాలలో సంబంధిత రుసుముతో జులై 30 లోగా సంబంధిత కళాశాలలో సమర్పించాలని, 200 రూపాయల అపరాధ రుసుముతో ఆగస్టు ఒకటి 2024 లోగా సమర్పించాలని తెలిపారు.

## దాశరథి శతజయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-చండూరు

ఈ నెల 22 న మహాకవి దాశరథి జయంతి సందర్భంగా సాహితీ మేఖల ఆధ్వర్యంలో శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి పున్న అంజయ్య, ప్రధాన వ్యవహర్త మంచుకొండ చినబిక్షమయ్య తెలిపారు.సోమవారం సాహితీ మేఖల వ్యవస్థాపకులు అంబడిపూడి వెంకటరత్నం జయంతి సందర్భంగా చండూరులో ఆయన విగ్రహానికి దాశరథి చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాశరథికి సాహితీ మేఖలకున్న అనుబంధం మేరకు దాశరథి శత జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పండ్లు పంపిణీచేశారు.. ఈ కార్యక్రమంలో చండూరు సాహితీ మేఖల ప్రధాన వ్యవహర్త మంచుకొండ చిన్న బిక్షమయ్య, కవి, రచయిత మద్దోజు సుధీర్ బాబు, తడకమళ్ళ శ్రీధర్, వెంకన్న, కటకం చిన్న, తాడిశెట్టి గంగాధర్, రావిరాల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# చిన్నారులు అంగన్వాడీ బాట పట్టాలి

● మాజీ ఎంపీటీసీ మాదూరి జ్యోతి రామచంద్రరావు

నవతెలంగాణ-రామన్నపేట

రెండు సంవత్సరాలు పైబడిన చిన్నారులందరూ అంగన్వాడీ బాట పట్టాలని దుబ్బాక గ్రామ మాజీ ఎంపీటీసీ మాదూరి జ్యోతి రామచంద్రరావు సూచించారు. సోమవారం మండలంలోని దుబ్బాక గ్రామంలో అమ్మ మాట... అంగన్వాడీబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ కార్యక్రమాలు ఉంటాయని ఆమె తెలిపారు. కొత్తగా తీసుకొచ్చిన న్యూ కరికులం గురించి వివరించారు.అంగన్వాడీ కేంద్రాలను గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అంతకుముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లలిత, వివో పల్లవి, సూపర్వైజర్ బలమణి, హేమలత, అంగన్వాడి ఉపాధ్యాయులు సరళ, పిల్లల తల్లులు,గర్భిణులు, కిశోర బాలికలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించండి

నవతెలంగాణ- సూర్యాపేట కలెక్టరేట్

ప్రభుత్వం డీఎస్సీని వాయిదా వేయాలని 25 వేల ఉద్యోగాలతో మెగా డీఎస్సీ ని ప్రకటించాలని,అక్రమంగా అరెస్టు చేసిన పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఇందురు సాగర్, డీఎస్ సి అభ్యర్థులని తక్షణమే విడుదల చేయాలని పీడీఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్ పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు నల్లొండ నాగయ్య డిమాండ్ చేశారు. సోమవారంసూర్యాపేట జిల్లా కేంద్రం లోని కామ్రేడ్ చంద్ర పుల్లా రెడ్డి విజ్ఞాన కేంద్రంలోని విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 రోజులుగా రాష్ట్రంలో వేలాది నిరుద్యోగ యువత డీఎస్సీ, గ్రూప్ 2 పరీక్షలు వాయిదా వేయాలని ఆందోళన చేస్తున్న కూడా ప్రభుత్వం అనాలోచితంగా అహంకారంతో ముందు పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు నిరుద్యోగులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, పీవై ఎల్ జిల్లా నాయకులు మండడి శ్రీధర్, శ్రీను, మధు, రమేష్ పాల్గొన్నారు.

## గాంధీనగర్‌లో అమ్మ మాట.. అంగన్వాడీ బాట

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ అర్బన్ పరిధిలో గాంధీనగర్ సెక్టార్, హౌసింగ్ బోర్డ్-3 అంగన్వాడీ సెంటర్ లో సిడిపిఓ మమతా ఆదేశాలు ప్రకారం సోమవారం అమ్మ మాట... అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు షెడ్యూల్ ప్రకారం తల్లులతో కిషోర బాలికలు ఎస్హెచ్జి గ్రూప్ వారితో ర్యాలీను నిర్వహించారు. తల్లిదండ్రులకు మీటింగ్ నిర్వహించి అంగన్వాడీ సెంటర్లో ప్రీ స్కూల్ కార్యక్రమాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పి రేవతి, అంగన్వాడీ టీచర్లు ప్రమీల, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## గగన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో మోకాలు మార్పిడి చికిత్స విజయవంతం

నవతెలంగాణ-చండూరు

స్థానిక మున్సిపాలిటీ కేంద్రంలో గగన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో రెండవసారి మోకాలు మార్పిడి చికిత్స విజయవంతంగా పూర్తయినట్లు ఆర్థోపెటిక్ డాక్టర్లు మల్లికార్జున్ , ఉమా మహేష్ , అనస్తీసియ డాక్టర్ నవీన్ కుమార్, తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గగన్ మల్టీ వెస్టి హాస్పిటల్ లో , అతి తక్కువ ఖర్చుతో మున్సిపల్ పట్టణంలో ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. మోకాలు మార్పిడి చికిత్స అవసరం ఉన్నవాళ్ళు తమ హాస్పిటల్ కి వచ్చి అతి తక్కువ ఖర్చుతో మోకాలు మార్పిడి చికిత్స చేసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు

## బెల్ట్ షాపు నిర్వాహకులకు మద్యం విక్రయించొద్దు

నవ తెలంగాణ - చండూరు

బెల్ట్ షాప్ నిర్వాహకులకు మద్యం విక్రయించరాదని నల్గొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి గట్టుప్పల్, చండూరు వైన్స్ యాజమాన్య నిర్వాహకులకు సూచించారు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో వైన్స్ నిర్వాహకులతో సమావేశంలో మాట్లాడారు గ్రామాలలో బెల్ట్ షాపులు ఏర్పాటు చేయవద్దన్నారు. వైన్స్ నిర్వాహకులు అలసత్వం వహించి బెల్ట్ షాపులకు మద్యం విక్రయించినట్లయితే వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటయ్య, ఎస్సైలు సురేష్ కుమార్, రామకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుక్కల బెడద నివారించాలని వినతి

నవతెలంగాణ-చండూరు

చండూరు మున్సిపల్ కేంద్రంలో కుక్కల బెడద నివారించాలని కోరుతూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మణికరణ్, ఎంపీడీవో అనురాధకు స్థానిక వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మున్సిపల్ కేంద్రంలో ఇటీవల 7 సంవత్సరాల చిన్న బాబు కుక్కల దాడిలో గురయ్యారన్నారు.వెంటనే అధికారులు స్పందించి కుక్కల ను నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ మురళీధర్, ఏఈ రమేష్, రైతు సంఘం నాయకులు రాచమల్ల వెంకటరెడ్డి,ఎస్, యాదయ్య, టి.సైదులు,మారయ్య, రమేష్, వీరమల్ల భిక్షం, బి శ్రీను, శంకరయ్య, ఏ.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలి :ఎంపీడీఓ

నవతెలంగాణ-మిర్యాలగూడ

సంఘంలో లేని సభ్యులను గుర్తించి కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలని ఎంపిడిఓ శేషగిరి శర్మ కోరారు. సోమవారం స్థానికంగా మహిళా శక్తి కార్యక్రమము ప్రోగ్రాం అమలు గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి, గేదెల పెంపకం పెరటి కోళ్ల పెంపకం మధుర యూనిట్ కోడి పిల్లల పెంపకం మిల్క్ పార్లర్ మహిళా శక్తి క్యాంటీన్ న్యూ ఎంటర్ప్రైజెస్, సోషల్ మొబిలైజేషన్ ద్వారా సంఘంలో లేని సభ్యులను గుర్తించుట కొత్త సంఘాలుగా ఏర్పాటు చేయాలన్నారు .అనంతరం విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లతో సమావేశము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కృష్ణమూర్తి, యూనీస్, సీసీలు, హైమావతి, నాగేంద్రమ్మ, బిచ్చమ్మ, అన్నపూర్ణ, రాజేష్ పాల్గొన్నారు.

# విద్యార్థి,యువజన సంఘాల నాయకుల అక్రమ అరెస్టులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

డీఎస్సీ, గ్రూప్స్ నిరుద్యోగులు, విద్యార్థి,యువజన సంఘాలు ఇచ్చిన ఛలో అసెంబ్లీ కార్యక్రమం నేపథ్యంలో నల్లగొండలో పీడీఎస్యూ, డీవైఎఫ్ఐ, పీవైఎల్ సంఘాల నాయకులు ఇందూరు సాగర్,మల్లం మహేష్, బి.వి.చారితో పాటు నిరుద్యోగులను సోమవారం తెల్లవారు జామున వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటి ఆశలతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పాలకులు నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేయలేదని అన్నారు. డిఎస్సి, గ్రూప్స్ 2,3,4 లలో పోస్టులు పెంచి ఒక్కో పరీక్షకు కనీసం 45 రోజులు సమయం ఇవ్వాలని పేర్కొన్నారు. 1:50ప్రకారం కాకుండా 1:100ప్రకారం పిలవాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పాలనలో నిరుద్యోగులకు న్యాయం జరగలేదని, ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల అభ్యర్థనను ను పట్టించుకోకుండా నిరంకుశంగా నిర్బంధం ప్రయోగిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని 46 ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అర్ధ రాత్రులు అరెస్ట్ లు చేయడం, అరెస్టుల ద్వారా నిరుద్యోగుల ఆశలపై నీళ్ల చల్లడం కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పరాకాష్ట కు నిదర్శనమని ఎద్దేవచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అరెస్ట్ చేసిన విద్యార్థి,యువజన సంఘాల యకులను,నిరుద్యోగులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో డీవైఎఫ్ఐ, పీడీఎస్యూ, పీవైఎల్ నాయకులు మాదాస్ రావన్,అభిలాశ్, నరేష్, ఉపేందర్, కిరణ్, స్వామి తదితరులు ఉన్నారు.




నల్లగొండడెస్క్ : తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ 2,గ్రూప్ 3 పరీక్షలు వాయిదా వేయాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లెంల శ్రీకర్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్లో నిరుద్యోగులు చేస్తున్న నిరసనకు వెళ్ళకుండా అక్రమ అరెస్టు చేసి మాడ్గులపల్లి పోలీస్ స్టేషన్లో బంధించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి గ్రూప్స్ పరీక్షలను కొన్ని రోజులు వాయిదా వేయాలని కోరారు. అరెస్టయిన వారిలో డీవైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ, బీసి సంఘం జిల్లా నాయకులు తండు లింగయ్య,ఊరిబండి శ్రీనివాసు తదితరులు ఉన్నారు.

# మత్స్యకారులకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అందించాలి

● ముదిరాజ్ మత్స్య సొసైటీ జిల్లా డైరెక్టర్ బైరబోయిన నర్సింహ ముదిరాజ్



నవతెలంగాణ-రామన్నపేట

మత్స్యకారులకు ప్రత్యేక సంక్షేమపథకాలు రూపొందించి అమలు చేయాలని, చెరువులు, కుంటలలోని మత్స్య సంపదపై ముదిరాజులకు, బెస్త గంగపుత్రులకు చెందే విధంగా ఆదేశాలు జారీ చేయాలని ముదిరాజ్ మత్స్య సొసైటీ జిల్లా డైరెక్టర్ బైరబోయిన నర్సింహ ముదిరాజ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల కేంద్రంలో వాల్పోస్టర్ను ఆవిష్కరించారు. స్థానిక తహసీల్దార్ లాల్బహదూర్కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజులను బీసీ డీ నుండి బీసీఏలోకి మార్చి, ముదిరాజ్ కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఏర్పాటు చేసి 1000 కోట్లు నిధులు మంజూరు చేసి 70శాతం సబ్సిడీతో సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేయాలన్నారు.50 సంవత్సరాలు నిండిన ముదిరాజు మత్స్యకారులకు ఆసరా పింఛను ఇవ్వాలని, ప్రత్యేక గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేయాలని, ముదిరాజుల కోసం ఉచిత చేప పిల్లల పంపిణీ 100శాతం మత్స్యకారులకే చేరే విధంగా పంపిణీ చేయాలని, లేనిపక్షంలో నగదు నైనా సొసైటీకి ఇవ్వాలని కోరారు. రాజకీయ రంగంలో ముదిరాజుల ప్రాతినిధ్యం పెంచడం కోసం మంత్రివర్గ వర్గంలో స్థానం కల్పించాలని, తెలంగాణ శాసనమండలిలో మూడు స్థానాలు, రాజ్యసభలో ఒక స్థానం, దాదాపు పది కార్పొరేషన్ చైర్మన్లను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మత్స్య సొసైటీ అధ్యక్షులు కందుల హనుమంతు, ఉత్త టూరు సొసైటీ అధ్యక్షులు నరసింహ, ఇస్కిల సొసైటీ అధ్యక్షులు నూతి రమేష్, ఎల్లంకి సొసైటీ అధ్యక్షులు కర్రె రమేష్, కక్కిరేణి సొసైటీ అధ్యక్షులు దుద్దు రాములు, పలివాడ సొసైటీ అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోప్రాజెక్టుల పూర్తికినిధులు కేటాయించాలి

● సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎస్ ఎల్ బి సి సొరంగం, బి వెల్లంల ప్రాజెక్టు పూర్తికి ఈ బడ్జెట్లో సరిపడ నిధులను కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు.. సిపిఐ నకిరేకల్ నియోజకవర్గ సమావేశం నార్కట్ పల్లి పట్టణంలో ఎస్ ఆర్ గార్డెన్ లో సోమవారం నాడు పెండ్యాల శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి సాగునీటి రంగానికి నిధులు కేటాయించి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ,రేషన్ కార్డులు , ఇళ్ల స్థలాలు,పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని ఆయన కోరారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగం కల్పించేందుకు ఉద్యోగ కాలండర్ను ప్రకటించి ఉద్యోగ ఖాళీలన్నింటిని భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యా వైద్య రంగాలలో పెరిగిపోతున్న అధిక ఫీజులు,అక్రమ మాఫియాను ప్రభుత్వం కళ్లెం వేసేందుకు అసెంబ్లీ సమావేశాల్లో చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ సమావేశంలో. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడింగ్ శ్రవణ్ కుమార్ నియోజకవర్గ నాయకులు ఎండి అక్బర్, బొడిగా సైదులు , గౌను లక్ష్మీ నరసయ్య, వెంపటి శ్రీనివాస్, జిల్లా సత్యం, పి అనంతరెడ్డి ,వంగాల, నాగయ్య, జిల్లా లక్ష్మణ్, జిల్లా సత్యం, సంగిశెట్టి శీను ,దార లక్ష్మయ్య, తీగల మల్లారెడ్డి,, తీగల పిచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

దామరచర్ల మండలం కేశవపురం గ్రామ రెవెన్యూ శివారులో గల సర్వే నెంబర్197 విషయంలో నకిలీ ఎస్ ఓ సి ద్వారా ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకుని దొంగ పట్టాలు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దిరావత్ శ్రీను నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. తక్షణమే ఆర్డీవో సమక్షంలో విచారణ జరిపించి దొంగ పట్టా పాస్ బుక్ లను గుర్తించి వెంటనే రద్దుచేసి ఈ అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు.

## లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నకిరేకల్

ది నకిరేకల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీని సోమవారం ఎన్నికల అధికారులు పి. వెంకటనారాయణ, ఎం. రాములు, సిహెచ్. సత్యనారాయణ సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పాశం నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా మన్నెం నగేష్, కార్యదర్శిగా కొత్త వీరారెడ్డి, కోశాధికారిగా కనుకుంట్ల మంగమ్మ, సహాయ కార్యదర్శిగా యానాల లింగారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అభినందించారు.